Reg. No. 1118. విడిపత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

Founder : K, NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 10-1-1944 No. 237

నిర్నిరోధమైన పత్రికాస్వాతంత్ర్యం

పత్రికా సంపాదకసభ సాధించవలెను

రాష్ట్రకమిటీలయెడల ప్రభుత్వపు నిర్లక్ష్యభావం

సంపాదక మహాసభలో బ్రెల్వీగారి ప్రసంగం

మదరాసు, జనవరి 10:—

నేటిదినం మధ్యాహ్నం 2-30 గం॥ జెమినిస్టూడియోలలో అ. భా. పత్రికా సంపాదక మహాసభ సమావేశానికి అధ్యక్షతవహించిన బ్రెల్వి గారు పత్రికలకు నిర్నిరోధమైన స్వాతంత్ర్యముండవలెనని నొక్కి చెప్పి, ప్రస్తుత దేశపరిస్థితులనుబట్టి సైనికవ్యవహారముల సందర్భమునతప్ప మరియే ఇతర విషయమునందుకూడ ప్రజలు తమ కష్టనిష్ఠురములను పత్రికలద్వారా తెలుపుకొనుటకు ఎట్టి అభ్యంతరము నుండ అవసరము లేనట్లు కనుపడుట లేదనిరి.

సయ్యదు అబ్దుల్లా బ్రెల్వీగారు తమ అధ్యక్షోపన్యాసమునందు యీ క్రిందివిషయములను చెప్పిరి:—

ఈ పత్రికా సంపాదకుల మహాసభవారు గవర్నమెంటువారితో ఒక ఒడంబడిక చేసికొనియుండిరి. ఈ ఒడంబడికలోని నియమములను పత్రిక లన్నియు మొత్తముమీద శిరసావహించి ప్రవర్తించినవి. ఏవైనాకొన్ని పత్రికలు ధర్మాతిక్రమణ చేసినప్పుడు, అట్టి పత్రికలను గర్హించి చేయదగిన ప్రతీకార చర్యలను జరుపుటకు యీ పత్రికా సంపాదకసభవారెంతమాత్రమును వెనుదీయలేదు. కొన్ని సందర్భములలో తీవ్ర దండనలను విధించుటకుకూడా యీసభవారు సమ్మతించియుండిరి. ఇదంతయును యీ సభవారు నిర్వహించిన వ్యవహారకాండ యైయున్నది. అందుకు యీ సభవారు గర్వించవలసి యున్నది.



ప్రభుత్వము-వైఖరి

అయితే, యీఒడంబడికలో చేరియున్న రెండవపక్షమువారు అనగా ప్రభుత్వంవారు తమ విధ్యుక్తధర్మమును ఇదివిధంగా సక్రమంగా నిర్వహించినట్లు చెప్పకోగలరా? కొన్ని రాష్ట్రీయ ప్రభుత్వములు మాత్రము మొత్తముమీద, యీ సభవారి సలహా ప్రయోజనమును సద్వినియోగ మొనర్చుకొన్నవి. తదితర రాష్ట్రీయ ప్రభుత్వములున్నూ ఇండియాగవర్నమెంటున్నూ తమకు వీలైన సందర్భములలో యీ ఒడంబడిక నియమములను అతిక్రమించి త్రోసి వేసినవని చెప్పవలసియున్నది.

ఆయారాష్ట్రములలో ఏర్పడిన పత్రికా సంపాదకమండలి ఏకగ్రీవంగా కొన్ని సలహాలను నూచించినప్పుడు రాష్ట్రీయప్రభుత్వములు ఆ సలహాలను నిరాకరించి నిర్లక్ష్యము చేసిన సందర్భములకు కొదువ లేదు. ఇండియా గవర్నమెంటువారు కొన్ని పరతు నియమములను పాటించెదమని యీపత్రికా సంపాదక మహాసభవారికి వాగ్దానము చేసియుండిరి. కాని, ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములు ఆ నియమములను పాటించక నిరాకరించినప్పుడు రాష్ట్రీయప్రభుత్వములు సర్వస్వతంత్రము లైనవనియు రాష్ట్రీయ ప్రభుత్వముల వ్యవహార చర్యలయందు ఇండియా గవర్నమెంటు జోక్యము కలుగజేసికొనజాలదనియు చెప్పి ఇండియాప్రభుత్వం తమకుబాధ్యతలేదని తప్పించుకొనినది. ఈవిధంగా యీ ఒడంబడిక నియమములను రాష్ట్రీయప్రభుత్వము లతిక్రమించుటకు ఇండియా గవర్నమెంటు సమ్మతించెను.

యుద్ధకార్యములను మనము నిరోధింపదలంచుకోలేదు

పత్రికా సంపాదక సభవారు యుద్ధ ప్రయత్నములను నిరోధింపదలంచుకోలేదు. ఢిల్లీ ప్రభుత్వంతో మనము చేసికొన్న ఒడంబడికకు ఆ విషయమే మూలకందముగా నున్నది. అదియునుగాక, న్యాయసమ్మతమైన రాజకీయోద్యమములను అణచివేయుటకు పత్రికలు తోడ్పడజాలవని కూడా మనము నిరూపించిన మూలసిద్ధాంత మొకటి కలదు. నేడు దేశంలో చెలరేగియున్న పరిస్థితులనుబట్టిచూడగా పత్రికలలోని వ్రాతలకు గవర్నమెంటువారు నిరోధములను కల్పించవలసిన అగత్యము కన్పించుటలేదు. ఒకవేళ సైనిక వ్యవహారావసరములకై మాత్రమే ఏవైనా నిరోధములను కల్పించవలసి యుండునేమో గాని, తదితరకారణము లేవియు కన్పించుటలేదు. మీరు మిక్కిలి, బాగా ఆలోచించుచూస్తే ప్రజలు న్యాయసమ్మతంగా చెల్లడించుకోదగిన కష్టనిష్ఠురముల పన్నింటిని పత్రికలలో వెల్లడించుటకు ఎట్టి ఆటంకమున్నూ లేకుండా నిర్నిరోధమైన పత్రికా స్వాతంత్ర్యం ఉండాలి. ఉదాహరణకు ఒక విషయం చెప్పెదను. జెయిళ్లలోని ఖైదీలకున్నూ నిర్బంధితులకున్నూగల సాధకబాధకములను పత్రికలలో ప్రకటించుటకు పరిపూర్ణ స్వాతంత్ర్యము పత్రికలకు ఉండాలి. ఈ అ. భా. పత్రికాసంపాదకసభవారు బొంబాయిలో చేసిన తీర్మానమును ఆధారంగా తీసికొని, కొన్ని రాష్ట్రీయప్రభుత్వములు అట్టి వార్తాప్రకటనావకాశముల పత్రికలకు లేకుండా నిరోధించుట అసమంజసముగా నున్నది.

2-వ పేజీ చూడుడు.

రూజ్వెల్టుకుకాంగ్రెసుకు గల తగాదాలు

కాంగ్రెసును ఎదుర్కొను ముఖ్య సమస్యలు

వాషింగటన్, జనవరి 9:—

అమెరికను కాంగ్రెసు ఎదుట సోమవారంనాడు చర్చనీయములు కాగల అంశములు పెక్కులున్నవి. కార్మికులగోడు, సోల్జర్ల వోట్లు, ధరల కంట్రోలు, పన్నుల విధింపు.

రాయిటర్ ప్రత్యేక విలేఖరి వీటిని ఇలా వివరిస్తున్నాడు: సదరు కాంగ్రెస్సుకూడా తిరిగి పదవీస్వీకారం చేయగల అవకాశం తమకు చిక్కిందని రిపబ్లికన్ పార్టీవారు ఆశిస్తున్నారు. దక్షిణాది డెమొక్రాట్ పార్టీవారేకులు పరిపాలకవర్గంతో అసంతృప్తులై వుంటున్నారని విన్నాము. నాల్గవ పర్యాయం తిరిగి రూజ్‌వెల్టే అధ్యక్షుడా? అన్న ప్రశ్న ఒకటి కలిగివున్నది. ఈ రాజకీయ వాతావరణ ప్రభావం కాంగ్రెసు చర్చలలో ప్రతిబింబిత మవుతుంది.

కార్మికుల గోడవ పరిపాలక వర్గపు నిర్వీక హీనత్వంచేత కలిగిందని విమర్శకుల అభిప్రాయం. యుద్ధం దీర్ఘంకావడానికి సమ్మెలు కారణమని 'ఒక గొప్ప అధికారి' ఇటీవల చేసిన ప్రకటన నాధారంగా గొని గవర్నమెంటు కంట్రోలు మరింత అధికంగా వలెనని కొందరు వాదించవచ్చును. అందుచేత కష్టపడి తాము యింతవరకు సంపాదించుకున్న హక్కులన్నీ భంగమైపోతున్నవేనని కార్మికులు ఆందోళన జెందవచ్చును.

మునుపటివలె సైనికుల వోట్ల సంగతి రాష్ట్రాలకు వదలిపెడితే లాభంలేదని అందువల్ల బహు కొద్దిమందే వోట్ చేయగలిగిరి, గనక యీపర్యాయం కేంద్రమే దానివిషయమై ఏర్పాటులు చేయవలెననీ రూజ్‌వెల్టు పట్టుపట్టివున్నాడు.

ప్రభుత్వం విరాళ మిచ్చి ధరలను నిలకడగా వుంచేందుకు యత్నించి కంట్రోలు చేయవలెనని ఇప్పటి పరిపాలకవర్గం సంకల్పం.

యుద్ధంపేరిట ప్రయివేటు పారిశ్రామికుల ప్రయత్నాలపై ఇంకా కంట్రోలు ఎంతకాలం ఏ విధంగా వుంటుంది? మళ్ళీ యుద్ధానంతరం సాధారణ పారిశ్రామిక పునరుద్ధరణ ఏవిధంగా జరగవలెను? అనే విషయం కాంగ్రెసులో చర్చకు రాగలదు.

ఈ పర్యాయం కూడే కాంగ్రెసు సభ చాల ప్రాధాన్యం గలిగివున్నది. లేపు ఎన్నికలలో సెనెటులోని మూడవభాగం, ప్రతినిధులసభ పూర్తిగా భర్తీకావలసి వున్నవి. ఇప్పటివారు తిరిగి అభ్యర్థులుగా నిల్చి నెగ్గవలె లేదా కొత్తవారికి స్థానం ఈయవలెను.

పోలాండు సరిహద్దు తగాదా

పరిష్కారానికి రష్యా ప్రభుత్వం సూచనలు గావించెనా?

లండను, జనవరి 9:—

పోలండు సరిహద్దు తగాదా పరిష్కారానికి రష్యా కొన్ని సూచనలు చేసిందని 'అబ్జర్వర్' రాజకీయవిలేఖరి అంటున్నాడు.

ఆ సూచనలను అతడు వివరంగావర్ణించాడు కూడా. కాని ఆ సంగతి తమకేమీ తెలియదని ఇక్కడి రష్యను వర్గములలో అంటున్నారు. తమకూ ఏ సంగతీ తెలియదని ఇక్కడి పోలండు వర్గములవారు అంటున్నారు.

కర్జన్ లైన్

'అబ్జర్వర్' పత్రికలో ఆదివారంనాడు చాల ప్రాముఖ్యంగా ఆ 'సూచన'లు ప్రకటితమైనవి. 1920 లో కర్జన్ గీచిన గిరిని అనుసరించి ఇంచుమించు రష్యా అంగీకరిస్తుందట. కొద్ది మార్పులు మాత్రం వుండగలవట. ఈ లెక్కన, 1939 లో రష్యా ఆక్రమించిన పశ్చిమప్రాంతములు పోలండుకు దక్కుతవి. బ్రెస్టులిట్‌వస్క్, లిథువేనియా మధ్య వున్న గ్రోడ్నో, బాలిస్టాక్ జిల్లాలను రష్యా ఇచ్చివేస్తుంది. పోలండు మర్యాదగా ప్రవర్తిస్తుందనీ, స్నేహభావంతోనే మెలగతుందనీ వారికి తోస్తే, లోవ్‌ను సైతం ఇచ్చివేయడానికి రష్యనులు సిద్ధపడతారట. విల్నా సోవియట్ లిథువేనియా అధీనమై వుంటుందట.

పోలండు తూర్పు భాగం రష్యా అధీనమవుతుంది. పశ్చిమాన జర్మన్ అధీన ప్రాంతంలోనుండి పోలండుకు కలిసివస్తుంది, దానికీ దీనికి సరిపోతుంది.

ఈ 'సూచన'లను సోవియట్ ప్రభుత్వం గతవారం తమ సేనలు సరిహద్దు దాటకమునుపు, లండన్‌లోని పోలండు ప్రభుత్వానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో తెలియజేసిందని విన్నట్లు 'అబ్జర్వర్' విలేఖరి ప్రకటించాడు.

అమెరికాలో పోలండువారి వైఖరి

లండను, జనవరి 9:—

అమెరికాలో పోలండు దేశస్థులు అనేకులున్నారనీ, వారిలో చాలమందికి రష్యా అంటే అసమానమనీ, రష్యాయందు వైముఖ్యం లేనివారు సహితం పోలండుకు ఎటుదిరిగి అన్యాయం జరుగుతున్నదేమోననీ భావిస్తున్నారని సండే టైమ్సు విలేఖరి అమెరికానుండి వ్రాస్తున్నాడు.

విల్కీపై 'ప్రావ్‌డా' తీసిన దెబ్బకు అందరు ఆశ్చర్యపడుతున్నారట. ప్రజాభిప్రాయం ఒత్తిడివల్ల టెహరాన్‌కు కెయిరోకు రూజ్‌వెల్టు వెళ్లాడు గాని అందరు ఆశ్చర్యపడుతుంటే మేమిటి? అని అందరు ఆశ్చర్యపడుతున్నారట. టెహరాన్, మాస్కోసభలలోకూడా రష్యనుల విశ్వాసాన్ని చూరగొనడానికి రూజ్‌వెల్ట్, కౌన్సిల్‌హాల్లులు చేయవలసినంతగా కృషిజేయలేదని విల్కీవాదమైవుండగా, అతడిమీదనే రష్యనులు ఆగ్రహించడ మేమిటా అని ఎవరికీ ఏమీ తోచడం లేదు.

'టెలిగ్రాఫు' వ్యాఖ్య

రష్యా పోలండు సరిహద్దు తగాదా నివారకు పోలండుకే ఎక్కువ సంతృప్తికలిగే విధంగా పరిష్కారమ్ కాగలదనీ, ఈలోపుగా రష్యనులు, పోలండువారు రాయబారాలు ప్రారంభించి, జర్మనుల నెదిరించి ఏకమై పోరాడవలసిందని డెయిలీ 'టెలిగ్రాఫ్' సూచించింది. జర్మనులవద్దనుండి ప్రదేశాన్ని లాగివేసేది రష్యనుసేనలేగాని పోలిష్‌సేనలు గావు గనక సోవియట్ సద్భావంలేనివాడు తూర్పు పోలండు ప్రాంతం పోలండుకు దక్కడం కష్టమనీ, సరిహద్దులోని కొన్ని ప్రదేశములకంటె ఆంగ్ల- అమెరికన్ ప్రభుత్వముల సదభిప్రాయం రష్యనులకు ఎప్పటికైనా ఎక్కువ విలువగలిగినదనీ వెర్నాన్ బార్టులెట్ న్యూస్‌క్రానికల్‌లో వ్యాఖ్యానించాడు.

నెహ్రూ చదువకూడని గ్రంథం!

అలహాబాదు, జనవరి 9:—

పండిత జవహర్‌లాలు నెహ్రూగారికు మాతృశ్రీమతి ఇందిరా గాంధీగారు కొన్నాళ్లక్రితం తన తండ్రిగారికి కొన్ని యితర పుస్తకాలతోపాటు హిందూస్థాన్ టైమ్సు ప్రచురించిన "సమాధానపడని భారతదేశం" అనే గ్రంథాన్నికూడా పంపిరి. ఈ గ్రంథముతప్ప తితి పుస్తకాలను నెహ్రూగారికి అందజేసినట్లు బొంబాయిప్రభుత్వ హోముశాఖ కార్యదర్శి ఆమెకు తెలిపెను. పై గ్రంథమును నెహ్రూగారికి పంపబీలులేదనియు, దానిని తిరిగి పంపివేస్తున్నట్లును ప్రభుత్వ కార్యదర్శి లేఖలో వ్రాసెను.

లేకుంటే రష్యన్ల ఎప్పటికైనా అల్లంత దూరాన వుంచడమే మేలని ఆతడు భావించేవాడనీ ధ్వనించేటట్లు విల్కీ వ్రాయడమే మిటి? 'ప్రావ్‌డా' అతడిమీదనే తిరిగి దెబ్బతీయడ మేమిటి? అని అందరు ఆశ్చర్యపడుతున్నారట. టెహరాన్, మాస్కోసభలలోకూడా రష్యనుల విశ్వాసాన్ని చూరగొనడానికి రూజ్‌వెల్ట్, కౌన్సిల్‌హాల్లులు చేయవలసినంతగా కృషిజేయలేదని విల్కీవాదమైవుండగా, అతడిమీదనే రష్యనులు ఆగ్రహించడ మేమిటా అని ఎవరికీ ఏమీ తోచడం లేదు.

'టెలిగ్రాఫు' వ్యాఖ్య

రష్యా పోలండు సరిహద్దు తగాదా నివారకు పోలండుకే ఎక్కువ సంతృప్తికలిగే విధంగా పరిష్కారమ్ కాగలదనీ, ఈలోపుగా రష్యనులు, పోలండువారు రాయబారాలు ప్రారంభించి, జర్మనుల నెదిరించి ఏకమై పోరాడవలసిందని డెయిలీ 'టెలిగ్రాఫ్' సూచించింది. జర్మనులవద్దనుండి ప్రదేశాన్ని లాగివేసేది రష్యనుసేనలేగాని పోలిష్‌సేనలు గావు గనక సోవియట్ సద్భావంలేనివాడు తూర్పు పోలండు ప్రాంతం పోలండుకు దక్కడం కష్టమనీ, సరిహద్దులోని కొన్ని ప్రదేశములకంటె ఆంగ్ల- అమెరికన్ ప్రభుత్వముల సదభిప్రాయం రష్యనులకు ఎప్పటికైనా ఎక్కువ విలువగలిగినదనీ వెర్నాన్ బార్టులెట్ న్యూస్‌క్రానికల్‌లో వ్యాఖ్యానించాడు.

ఇండియాలో బ్రిటనువిధానం

క్షామనివారణకై ప్రభుత్వకృషి

ఇండియామంత్రి సమర్థన

యూర్కు, జనవరి 9:—

నేటిదినం ఇండియామంత్రి అమెరిగారు ఇచ్చట మాట్లాడుచు భారతదేశం విషయమై ప్రభుత్వమువారు అవలంబించిన విధానమును సమర్థించుచు క్షామనివారణ సందర్భమున కేంద్రరాష్ట్ర ప్రభుత్వములు తీసికొనిన చర్యలను ప్రశంసించుచు మాట్లాడిరి.

అమెరిగా రింకను ఇట్లుచెప్పిరి:—

ఏజాతి, ఎప్పుడును చేయనంత ఉదారమైన సూచనను బ్రిటను భారతదేశమునకు సర్ స్టాఫర్డు క్రిప్సుద్వారా గావించి యుండెను.

సర్ స్టాఫర్డుక్రిప్సుద్వారా మనము భారతదేశమునకు పంపిన సూచనల నిరాకరణకు అనేకకారణములు కలవు. ఈ సూచనలను గాంధిగారును, కాంగ్రెసు నాయకులును నిరాకరించుటకు కారణమేమనగా, మన బలహీనస్థితిని గుర్తించి, త్వరలో అపజయము తప్పదని గుర్తించి, ఈ అపజయమువల్ల కలుగు ఫలితములలో భారతీయులను సూత్ర భాగస్వాములుగా చేయుటకు మనము ఆదుర్దాగా నున్నామని వారు తలచినట్లు కనబడుచున్నది. అపజయములు కలుగుచున్న సమయమున మన మా సూచన గావింపవలసివచ్చెననియు, జయము కలుగునను నమ్మకము కలుగునప్పుడు మనము దాని నపహరించుకొందుము, లేదా దానిలో కొన్ని మినహాయింపులు చేయుదుమని భారతదేశములో యికను చాలమంది తలచుచున్నట్లు నాకు తెలియుచున్నది. మన దృక్పథమును, ఉద్దేశ్యమును అర్థముచేసికొనకపోవుటవల్లనే వారిట్లు తలచుచున్నారు.

విపరీతనోట్లచలామణి తప్పనిసరి

యుద్ధంలో భారతదేశము గావించిన సహాయము మహత్తరమైనది. ఈ యుద్ధకృషి మూలకంగా భారతదేశ ఆంతరంగిక పరిస్థితులు పూర్తిగా తారుమారైనవి. సైనికుల కొరకును, యుద్ధఫ్యాక్టరీలయందలి కార్మికుల కొరకును, విమానాశ్రయనిర్మాణము మున్నగు యుద్ధకార్యములకొరకును విశేషంగా ద్రవ్యము వెచ్చింపబడినది, ఇండియా ప్రభుత్వమువా రెంతచేసినను, నోట్ల చలామణివల్ల కలుగు అనర్థములు అనగా, ధరలు పెరుగుట, కొందరు నిలువచేయుట, కొందరికి ఆహారపదార్థములు తక్కువనుట మున్నగు అనర్థములు తొలగియుండెడివిగావు.

గొప్పక్షామము తప్పిపోయినది

ఘోరమగు బెంగాలుక్షామము విషయమై విచారించునప్పుడు ఈ విషయమును మనము నందుంచుకొనవలెను. భారతదేశమునందలి కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వముల దూరదృష్టివల్లను, పరస్పర సహకారభావమువల్లను భారతదేశ పశ్చిమ, మధ్య, దక్షిణప్రాంతములందు బెంగాలు క్షామముకంటె గొప్పక్షామము తప్పిపోయెను. ఖండాంతరములనుండి గూడ భారతదేశమునకు చాలా సరుకు పంపబడెను. ముందుసైనికచర్యలు గైకొనబడనందుటవల్ల నావలకు చాలకష్టముగా నుండినను బ్రిటను నావలను సరఫరాచేసెను. పంజాబులో గత సంవత్సరము వసంతకాలమున గోధుమలు బాగా పండెను. ఇవి భారతదేశమునందలి ప్రభుత్వములకు బాగుగా తోడ్పడెను.

మరల యిట్టివిపత్తు జరుగదు

ఇండియాప్రభుత్వమువారి కొన్ని పనులున్నను వారు బెంగాలువిషయమై శ్రద్ధవహించియే యుండిరి. కాని, రాష్ట్రీయ ప్రభుత్వము సరియైన చర్య గైకొనలేదని నిర్ధారణ కాకముందే కేంద్ర ప్రభుత్వము రాష్ట్రీయ ప్రభుత్వ వ్యవహారములలో జోక్యము కలిగించుకొనియుండినచో భారతదేశములో క్రమేపి స్వాతంత్ర్యము స్థాపించుటకును బాధ్యతాయుత ప్రభుత్వము నేర్పరుచుటకును మనము గావించిన వాగ్దానమునకు విరుద్ధముగా చేసియుండెడివారు. ఐనప్పటికి ప్రజల జీవితమున కవసరమగు వస్తువులను సమకూర్చుటకు అవసరమగుచో యుద్ధం మూలకంగా తాము గైకొన్న ప్రత్యేకాధికారములను ఉపయోగింప వెనుదీయరని కేంద్ర ప్రభుత్వమువారు స్పష్టముచేసిరి. ఇందుకు బ్రిటిషు ప్రభుత్వము, బ్రిటిష్ పార్లమెంటు సంపూర్ణముగా తోడ్పడెదరని ఇండియా ప్రభుత్వమువా రెంచవచ్చును.

అట్లాంటికు చార్టరు సూత్రాల అనులు

అట్లాంటిక్ చార్టరువంటి ప్రణాళిక తయారుచేయబడునని ఒక సంవత్సరం ముందుగానే ఊహించి, ఇప్పటికి 8½ సం॥ల క్రిందట లిన్‌లిత్గోప్రభు వొక ప్రకటన చేసియుండెను. యుద్ధానంతరము భారతదేశ ప్రజలు తమ రాజ్యాంగ విధానమును తయారుచేసికొనవచ్చుననియు, ఆ రాజ్యాంగ విధానము ద్వారా భారతదేశమునకు బ్రిటిష్ కామన్‌వెల్తు నందలి దేశములతోను, ఇతర దేశములతోను సమానత్వము కలుగుననియు ఆయన చెప్పియుండెను. ఈ వాగ్దానము విషయమై కలుగు అపోహలను తొలగించుటకు 2 సం॥ క్రిందట సర్ స్టాఫర్డు క్రిప్సు భారతదేశము వెళ్లియుండెను. అంతేకాక లహములు, అరాజకమువల్ల తప్పని సరిగా నేర్పడు భయము, లేమి యుండరాదనికూడ మా ఆశయము. యిట్టి ఒడంబడిక తయారు చేయునవకాశము మూడు సంవత్సరములనుండి యేర్పడియుండెను. కాని యీ అవకాశమును భారతీయులు ఉపయోగించుకొననందుకు దుఃఖించుచున్నాను. ఇందుకు బదులు ప్రతివారు యితరుల కోర్కెలకు, హక్కులకు విరుద్ధముగా కోర్కెలు కోరుచున్నారు. ఐనప్పటికి భారతీయులు రాజనీతిపరిజ్ఞానము ప్రదర్శింతురనియు ఒడంబడికకు వస్తురనియు ఆశించుచున్నాను.

భారతీయుల అడ్డుప్రశ్నలు

ఎమెరీగారు రుపన్యసించుచుండగా చాలమంది భారతీయయువకులు, అనేకఅడ్డుప్రశ్నలు వేసిరి. కమ్యూనిస్టులగు యువకులు భారతీయులకు మద్దతుచేసిరి. కాని ఈఅడ్డంకులు నిష్ప్రయోజన మయ్యెను. సభ సమాప్తము కానున్నసమయమున ఒక కమ్యూనిస్టు వేదికపైపు ఒక కాగితముల కట్ట పడవేయగా అతనిని సభనుండి వెడలగొట్టిరి. తన్ను అడ్డుపెట్టుటకు చేసిన ప్రయత్నములను ఎమెరీగారుపరిగణింపలేదు. సభాంతమున చాలప్రశ్నలకు సమాధానము లొసంగెను.

న్యూఢిల్లీ, జనవరి 10:—

సెంట్రలు అసెంబ్లీ డిప్యుటీ ప్రెసిడెంటు శ్రీ ఏ. వీ. దత్తాగారు బెంగాలు గవర్నరు పదవికి ఆస్ట్రేలియను పౌరుని నియామకం విషయమై ఇండియా ప్రభుత్వం అసమ్మతి తెలుపకపోవుట గూర్చి చర్చించుటకై అసెంబ్లీలో అజ్జర్నమెంటు తీర్మానాన్ని ప్రతిపాదించునట్లు నోటీసు యిచ్చియున్నారు.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్పమ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు: బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు: సేలం.

గత 71 సంవత్సరముల నుండి భారతదేశమునకు సేవ చేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ఇండియాలో జాతీయప్రభుత్వం లేనప్పుడు పత్రికలకు పూర్తి స్వాతంత్ర్యం అవసరం

శ్రీ జి. ఏ. నటేశనుగారి స్వాగతోపన్యాసం

అ. భా. పత్రికాసంపాదక మహాసభ అధ్యక్షునకు ప్రతినిధులకు స్వాగతమొసగుచు సన్మానసంఘాధ్యక్షులు శ్రీ జి. ఏ. నటేశన్ గారు ఇల్లా చెప్పారు:—మీ అందరకూ నాహృదయపూర్వకమైన స్వాగతం.



ఈ మహాసభ అవసరాన్ని విపరీతమైన సమావేశంలో గాంధీగారు ప్రవచనసమర్థనాన్ని చెప్పి పుంజిరి:—

"భారతదేశమునందలి క్రింద జాతిచేనిన పుత్రరుపులు ఉమలుజరిగితే సంపాదకుడు పట్టి ఆచేతనుడైపోతాడు. దాన్ని స్వాభిమానంగల యే సంపాదకుడూ పర్షించడు. మన హక్కులను రక్షించుకోవటానికి స్వతంత్రమైన స్వేచ్ఛాయుతమైన పత్రికలు నిలనిల్లటానికి మార్గాలన్వేషించటానికి మనం సమావేశమయ్యాం. కొన్ని కొన్ని సందర్భాల్లో ప్రభుత్వచర్యలను విమర్శించవలసి వస్తోంది. అంతేమాత్రంచేత పత్రికలు పూర్తిగా సహాయం చెయ్యటం లేదనరాదు. 1940 వేసవిలో ఇంగ్లండుపై దండయాత్ర వచ్చిపడుతోందను కంటూంటే పత్రికలు యథేచ్ఛగా స్వతంత్రాభిప్రాయాలను వెల్లడించటానికి ఆటంకంలేదని అన్నారు ప్రకటించాడు. అల్లాంటప్పుడు ప్రజలకు బాగ్యతగల ప్రభుత్వం లేని భారతదేశంలో భారతపత్రికల స్వాతంత్ర్యాన్ని రక్షించటం ఎంత ఆవశ్యకమో ఆలోచించండి. బ్యాయను పత్రికలకే వదలి, స్వేచ్ఛగా అభిప్రాయాలను వెల్లడించటానికి ఆటంకం ఉండరాదనీ, అడుగడుగునకూ అడ్డంకులు పెట్టరాదనీ మా విన్నపం. ఆజ్, జన్మభూమి, ట్రిబ్యూన్, అమృతబజార్ పత్రిక, హితవాద, హిందూస్తాన్ టైమ్సు మున్నగు పత్రికలపై గావించిన పుత్రిర్యులు కొంచెం నిదానిస్తే అనవసరమైనవని తేలిపోతుంది.

2-వ పేజీ చూడుడు

పి.జి.యస్. ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు

మాచే తయారుచేయబడుచున్న యీ ఆయిలు ఎక్స్‌పెల్లర్లు మార్కెట్టులో శ్రేష్ఠమై, యెక్కువ నూనె దిగుబడినిచ్చునూ, చాల సమర్థముగా పనిచేయుచున్నవి. ఇవికాక మేము యితర అన్నిరకములను ఎక్స్‌పెల్లర్లకు క్రొత్త సామానులు పెట్టింగుసామానులు సప్లయిచేయుచున్నాము. వివరములకు:—

పి. గోవిందరాజు అండ్ సన్సు,

ఇంజనీర్సు, గుంటూరు. (S. I.)

రిలయన్సు

స్త్రీల పైజు

రిస్టు వాచీలు

రోల్డు గోల్డు కేసులు

స్టెయిన్ లెస్ స్టీల్ బ్యాక్

స్విస్ లివర్ మూమెంట్సు. 15 జాయల్సు గలవి.

టానూ లేక రెక్టాంగ్యులర్ ఆకారములు

ఖచ్చితము గ్యారంటీ యివ్వబడును.

రు. 65.

వ్రాత పూర్వకమైన రెండు సంవత్సరముల గ్యారంటీ.

Orr & Sons Ltd.

MADRAS. COTACAMUND. RANGOON.

POST BOX No. 317 MADRAS.

నర్తకి తెలుగు మాసపత్రిక సం॥వ చందా రూ. 1-0-0 సమర్థులైన ఏజంట్లు కావాలి! మీ వ్యాపారాభివృద్ధికి నర్తకిలో ఒకసారి ప్రకటించి చూడండి.
మేనేజరు-నర్తకి, కాకినాడ.

సౌశల్యకరణి (పుస్తకాలు) లైలము. సర్వ నొప్పులకు, వాపులకు, యుసుకలు విరిగిన ఇది దివ్యమైన స్థానిక మంచు. క్రయం రు.1-4 సౌశల్యకరణి హోమ్, పుత్తూరు, P. O. నెల్లూరుజిల్లా.

కావలెను

అన్నిగ్రామములలోను రు 15 నుండి రు 30/-వరకు జీతము లేక కమీషన్ మీద పనిచేయుటకు కావలెను. తెలుగు స్పెషలిస్టులు. పూర్తి వివరములకు వెంటనే వ్రాయుడు. మేనేజరు, జి. యస్ యస్ లిమిటెడ్, బెజవాడ.

ది టైమ్ షాప్,
బెజవాడ
వెస్టెండ్, జనిత్, గడియారములు-సరసమైన ధరలకు దొరకును. రిపేరింగు గ్యారంటీగా చేయబడును
ప్రో॥ యం. హుసేన్.

మెషినరీ అమ్మకము
8 హెచ్. పి. హారిజాంటల్ లోకోటైప్ మ్యూబ్యులర్ బాయిలరు, నీట్లు, స్ట్రాంగేజ్ కాలంలు, సేఫ్టీ వాల్వులతో సహా అమ్మకానికి కలదు. పనిచేయుచునుయలేదు.
ఆంధ్రా ఫార్మస్యూటికల్ వర్క్స్, లిమిటెడ్.
బెజవాడ.

టెండరు నోటీసు

పాలకొల్లు మునిసిపాలిటీ

మునిసిపల్ సరిహద్దులలోని నర్సాపురం కాలువరోడ్డుమీద 5 ఫర్లాంగుల పొడువున సిమెంటు కాంక్రీటు చేయుటకు సీలుచేసిన టెండర్లు ది 19-1-44 తేదీ సాయంత్రము 4 గంటల లోపుగా కమీషనరుగారిచే తీసికొనబడును. యస్టిమేటు మొత్తము రు 31,300/-లు. టెండరు షరతుల ప్రకారం సిమెంటు డిపార్టుమెంటుద్వారా సప్లయి చేయబడును. టెండరు ఫారములు స్పెసిఫికేషనులు వగైరా మునిసిపల్ ట్రెజరీలో రు 2/-లు జమకట్టిన మీదట సప్లయి చేయబడును యితర వివరములు ఆఫీసుపనిచేయు రోజులలో మునిసిపల్ యింజనీరుగారివద్ద నుండి తెలిసికొనవచ్చును.
కమీషనరు

నోటీసు

బెంగాల్ నాగపూర్ రైల్వే

ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77, 140 సెక్షనుల క్రింద క్లెయిములను గురించి నోటీసు.

ఇందుమూలముగా ఎల్లరకును తెలియజేయునదేమనగా, జంతువులుగాని, వస్తువులుగాని, పోయినందుకుగాని, నష్టమైనందుకుగాని, అధికపుబాగ్జీల వాపసుకుగాని, ఇంకను తదితర క్లెయిములకు బెంగాల్ నాగపూర్ రైల్వే, కలకత్తా, ఏజంటు అండ్ జనరల్ మానేజరుకు వ్రాసికొనుటకు చదులు. ఈ క్రింద తెల్పిన అధికారికి వ్రాసికొనవలెను.

ది క్లెయిమ్స్ ఆఫీసర్,
బి. యన్. రైల్వే,
నం. 1, రాయల్ ఎక్ఛేంజ్ప్లేస్, కలకత్తా

పై విధమున జారీచేసిన నోటీసుగారి ఇండియన్ రైల్వేస్ ఆక్టు 77,140 సెక్షనుల క్రింద బి. యన్. రైల్వే పరిపాలకవర్గము మీద జారీచేసిన నోటీసుకు సమముగ భావింపబడును.

డబ్ల్యు. ఆర్. ఫిజెరాల్డు,
ఏజంట్ అండ్ జనరల్ మానేజరు.

నియో-వరోల్
శరీరాన్ని, నరాలను బలపరచును ఆకలి హెచ్చించి జీర్ణం వృద్ధిపరచును. శరీరంలో నిలవమన్లు, ఖనిజాలు లోటుగల పూర్తిచేయు టానిక్కు. బలహీనాన్ని త్వరలో అంతమొందించి, రోగికి హుషారికంగా వెంటనే మార్పునకలుగజేసి, శైథిల్యాన్ని నివారించును (1)
RAYMANN LABORATORIES,
Post Box No. 12210,
Calcutta
సోల్ డిస్ట్రిబ్యూటర్లు లిరసైట్సు కంపెనీ, తెణుకు, పశ్చిమగోదావరి జిల్లా.

గంటల పంచాంగం

స్వభాను సం॥ పుష్య బ॥ ప్రథమ 1944 సం॥ జనవరి 11 మంగళవారం సం॥ ప్ర సా॥ 5-26 పుష్యమీ నక్షత్రం సు 6-31 ల 4-49 కు.
బ॥ ద్వితీయ జనవరి 12 బుధవారం సం॥ ప్ర రా॥ 7-23 పుష్య ఉ 8-38 నక్షత్రం రా॥ 10-51 ల 12-37 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ పుష్య శు॥ పూర్ణిమ సోమవారము

పత్రికా స్వాతంత్ర్యము

పత్రికాసంపాదకుల మహాసభ ప్రారంభమై మూడు వత్సరముల కంటె ఎక్కువ గాలేదు. వయస్సును బట్టి చూచినచో నిది ఇంకను శైశవావస్థయందున్న దనియే చెప్పవలెను. అయినను ఈ కొలది కాలములో నీమహాసభ పత్రికా స్వాతంత్ర్య రక్షణార్థ మెన్నియో క్లిష్ట పరిస్థితుల నెదుర్కొనవలసి వచ్చెను. అధికారవర్గముతో నెన్నియో సంఘర్షణలకు సిద్ధపడవలసి వచ్చెను. కొన్నివిషయములలో అధికారు లనుసరించిన విధానమువలన, నీ మహాసభవారి ప్రయత్నముల వలన ప్రయోజన మేమైన నుండునా యను నిస్పృహ యేర్పడిన సమయములు గూడ అనేకములు గలవు. కాని ప్రధానమగు అనేక విషయముల యందు సంపాదక సభవారి ప్రయత్నములు ఫలవంతము గాకపోయినను వీరి ప్రయత్నములన్నియు నిష్ఫలమైనవని చెప్పుటకు వీలు లేదు; ప్రస్తుత యుద్ధ పరిస్థితులను, అంతకంటెను గూడ దేశమునందు దిపుడేర్పడియున్న రాజ్యాంగ ప్రతిష్టంభనను జ్ఞప్తియందుంచుకొనిన యెడల నింతవరకు సాధింపబడిన కార్యము అల్పమనియే చెప్పవలసి యున్నది.

కాని ప్రధానమగు పత్రికా స్వాతంత్ర్య రక్షణ సమస్యయందు మాత్రము సంపాదక మహాసభవారి ప్రయత్నము లింకను, అరణ్యరోదనముగనే యున్నవని అంగీకరింపక తప్పదు. అధికార వర్గమువారు, మూడువత్సరముల క్రింద, పత్రికల కించుమించు పూర్తిగ వాగ్బంధన మొనర్చు కరిన నిబంధనలను, అధికారుల పర్యవేక్షణను విధించినపుడు, సంపాదకుల ప్రథమ సమావేశమునకు అధ్యక్షతవహించిన కె. శ్రీనివాసన్‌గారు, సదరు నియమము లమలులోనికి వచ్చిన యెడల "పత్రిక సంపాదకులు జీవములేని యంత్రములవలె అధికారుల చేతులలో కీలుబొమ్మలై పోవలసివచ్చు"నని ప్రకటించి "యుద్ధ పరిస్థితులను పేరుచే దేశము నందలి రాజకీయ జీవితమును పూర్తిగ నణగద్రొక్కు చర్యలకు పత్రికా సంపాదకు లే మాత్రము భాగస్వాములుగ నుండరని స్పష్టపరుపవలె"నని హెచ్చరించిరి. భారత ప్రభుత్వము వారపుడు, రాజకీయాందోళనను అణగద్రొక్కుట కనిబంధనల నుపయోగించు నుద్దేశ మేమాత్రము తమకు లేదనిస్పష్టముగ వాగ్దాన మొనర్చియుండిరి. కాని, బ్రెల్వీగారు నుడివినటుల ప్రభుత్వము వారాచరణయందుమాత్ర మీవాగ్దానము నెపుడును మన్నించియుండలేదు. యుద్ధపరిస్థితులలో, శత్రుభయమునుండి దేశమును రక్షించుట కుద్దేశింపబడిన ఈ యిధికారములు నన్నిటిని, భారతదేశ రాజకీయాశయములను గురించిన ఆందోళనను నిర్మూలించుటకు అధికారులు స్వేచ్ఛగ నుపయోగించుచుండిరి. చాలసందర్భములలో, తొమ్మిదిమంది ప్రజలకును, తుపాను ప్రమాదములచే నిరాశ్రయులైపోయిన దురదృష్టవంతులగు ప్రజలకును సహాయముగోరుచు వార్తలు గూడ, అధికారులనిబంధనల నిబంధముక్రింద నిషేధించుట కేమాత్రము సంశయించుటలేదు. అట్టిదో-ఇకరాజకీయాందోళనయెడల అధికారులీ నిషేధాధికారములనెటుల నుపయోగించుచుండిరో చేరుగ చెప్పవలెనా! పెరుగుచు రాష్ట్రీయ పత్రికాసలహాసంఘములు, కేంద్రపత్రికాసలహాసంఘములున్నను, అధికారులు గావించిన నిషేధపు సూచనల నుల్లంఘించినవారిపై సర్వకైకొను విషయములు దప్ప, సదరుసూచనలు ఎంతవరకుసరియైనవను విషయము లీసంఘములయెదుట చర్చకునచ్చిన సందర్భములు గాని, సంఘములు తమంతగ సలహాయొసగినచో వానిని అధికారులు మన్నించిన సందర్భములుగాని చాల తక్కువ. అందుచే నీపత్రికా సలహాసంఘముల పద్ధతి, పత్రికా స్వాతంత్ర్యమును రక్షింపగల్గెనని గాని, నిషేధ నిబంధనల దేశీయ రాజకీయాందోళనకు వర్తింపకుండ నివారింపగల్గెనని గాని చెప్పుట కేమాత్రము వీలులేదు.

బ్రెల్వీగారు నుడివినటులమూడు వత్సరముల నాటికిని నేటికిని పరిస్థితులు పూర్తిగ మారిపోయినవి. ఐరోపాయందు మిత్రవిజయ కాంతులు దిగంతములయం దంతటను వ్యాపించుచున్నవి. భారతదేశమునకుగూడ జపాను దండయాత్ర భయము తొలగిపోయినదని భారత ప్రధానసేనాని ఇటీవలనే వెల్లడించెను. ఈ దేశమున కిపుడు ఎక్కువ శత్రుభయముగాని, యుద్ధభయముగాని లేదు. కనుక, ప్రభుత్వమువారింతవరకును అమలు జరుపుచున్న కఠిన నిషేధములకంతగ అవసరము లేదు. ఈ దేశమునందలి పత్రికలు ప్రభుత్వంవారి యుద్ధప్రయత్నములకెపుడును అడ్డుపడగిలి యుండలేదు. కనుకవానినిమ్ముటకు అధికారులకు సంశయించుట అనవసరం. అందుచే దేశమునందలి సాంఘిక రాజకీయోద్యమములకు సంబంధించిన విషయములకైనను, ఇకమీద నిషేధములను సెన్సారు నిబంధనలను పూర్తిగ తొలగింపవలెను. ఈ సందర్భమున బ్రెల్వీగారును సంపాదకమహాసభవారును గావించు ప్రయత్నములు ఫలితములను దేశమంతయు ఆతురతతో నిరీక్షించుచుండును.

ఉపాధ్యాయులు నిరశనదీక్ష మానిరి

అహ్మదాబాదు, జనవరి 9 — ప్రేమ్‌చంద్ రాయ్‌చంద్ ట్రెయినింగు కాలేజి అధికారులు ఆ కాలేజి ఉపాధ్యాయులు తెలిపిన సంగతులను సానుభూతితో ఆలోచించినందున వారు తమ నిరశన వ్రతమును మానిరి

కలకత్తాలో రేషనింగు

కలకత్తా, జనవరి 9 — జనవరి 31 వ తేదీనుండి కలకత్తాలో కూడ గనుక పదార్థముల రేషనింగు అమలులో రాగలదని ప్రకటింపబడుచున్నది. బియ్యము, వరి, గోధుమలు, గోధుమపదార్థములు పిండి, రవ, రొట్టెలు, నూడిల్స్

కలకత్తాలో చావులు

కలకత్తా, జనవరి 9 — నిన్నటిరోజున కలకత్తా ఆసుపత్రులలో 12 మంది నిరుపేదలు గోధుమలు దొరకపోయి మరణించారు. 23 మంది కొత్తగా చేరారు. 14 మంది ఆసుపత్రులు వదలి వెళ్లారు.

ఏప్యాయుద్ధం

పోలోనోయీ రష్యను వశమైనది

జర్మనులిక యుద్ధం చెయ్యరా?

మాస్కో, జనవరి 9 — పోలోనోయీ రష్యనుసేనల వశమైనది. ఇది చాలా ముఖ్యమైన రైల్వేజంక్షను కాబట్టి సెట్సు-పోడోల్స్కి ప్రాంతాలని ఇది ముఖ్యమైన పట్టణము. ఇందులేవ్కా అను పట్టణాన్ని కూడా రష్యనులు పట్టుకొన్నారు. బటామీరునుంచి పెషిలోవ్కాకు పోయే రైలుమార్గం మీద పెషిలోవ్కాకు ఆగ్నేయంగా 18 మైళ్లలో పోలోనోయీ కలదు. కీవు ప్రాంతంలో బూకీ, కొగార్లికు అను పట్టణాలను కూడా రష్యనులు పట్టుకొన్నారు కొగార్లికు ఆనేది బెలయా సెర్కోవుకు 20 మైళ్లు తూర్పుగా ఉన్నది

ఈ విధంగా నీపరునదీ ప్రాంతంలోనుండి జర్మనుసేనలు వేగంగా వెనుకకు తరిమివేయబడుచున్నవి. బెర్గిచేవుకు వాయవ్యంగాను వైరులిగాను దక్షిణంగాను చాలా మీండి పోరాటం జరుగుతోంది వినిత్సా-టూ నగరమును యీరాన్య దిశనుండియు తూర్పునైపునుండియు రష్యనుసేనలు విజృంభిస్తున్నాయి. ఆనగరానికి 12 మైళ్లలో రష్యనుసేనలు కలవు

పోలెండులో పురోగమనము

పోలెండులోనికి దూచ్చుకొనిపోయిన రష్యనుసేన గోవోన్నైపున నిపరునది కుడి యొడ్డున ముందుకు పోవుచున్నది

సార్నీ అనే పట్టణంమీదకు రష్యనుసేన దండెత్తుచున్నది జర్మనులు రష్యనుభాటికి ఆగలేకుండా ఉన్నారు.

సార్నీకి నైరృతిగా 7 మైళ్లలో రష్యను లిప్పుడు ఉన్నారు. అనగా రష్యనులు పోలెండు సరిహద్దులను దాట పోలెండులోనికి 88 మైళ్లు ముందుకుచొచ్చుకొనిపోయిరి లెనిన్గ్రాడు వెనుక నైపున జర్మనులు 100 రష్యను గ్రామాలను పూర్తిగా తగులబెట్టిరి పైనుంచి చిచ్చుబాంబులను వేసి తగులబెట్టుచున్నారు.

జర్మనులిక యుద్ధం చెయ్యరా?

స్టాకుహోం, జనవరి 9 — జర్మనీలోని ఒక సైనిక శాఖాధికారి యీ క్రిందితీరుగా చెప్పెనని నార్వేలోని జర్మను నిర్వహిత రేడియో నేడు ప్రకటించెను —

తూర్పురంగంలో అనగా రష్యాలో యుద్ధంయిదమిత్థ మని తేలిపోగలదు. ప్రస్తుతం ఆ రష్యారంగంలో జర్మను సేనలు వెనుకకు పారిపోవుచున్నది ఇంకా వేగంగా వెనుకకు పారిపోగలవు అన్నిరంగాలలో మరష్యను సేనలు తండోపతండములుగా ముందుకు చొచ్చుకొని వస్తున్నాయి. కొత్త ఘూబాగములను ఆక్రమించవలెననే సంకల్పంతో మాత్రమే గాక యావత్తు రంగంలోను శత్రువులను రూపుమాపవలెననే ఉద్దేశంతో రష్యనులు దండెత్తి వస్తున్నారు.

బి. ఎ. నటేశనుగారి ప్రసంగం

1-వ పేజీ తరువాయి

ప్రభుత్వచర్యల విమర్శ

ఆహారపరిస్థితిని గూర్చి డా॥ ముఖర్జీ ప్రకటనలు ప్రతిబంధన పరిస్థితిని గూర్చి టూ యీ ఫిషర్ వ్యాసాలు ప్రభుత్వమెంత నిరోధించినా ప్రజలు తెలుసుకుంటూనే వున్నారు. కొన్ని పత్రికల సందర్భంలో ప్రభుత్వం పైకొన్న నిర్బంధమాత్రం సబబుగాదు. దుందుడుకుగ ఛల్లా కార్యవర్గం పుత్తెర్వులు నెయ్యరాదని న్యాయవాది వారెన్నో మార్లు మండలించారు. ఈ సందర్భంలో మన సరుపు ప్రతిష్ఠలను, గౌరవ మర్యాదలను నిలుపుకొని మన బాధ్యతలనెరిగి మసిపాలనత్రాన్ని నిలబెట్టుకోవటం మన ధర్మం

యుద్ధానంతరం

యుద్ధానంతరం మనబాధ్యతలు పెరుగగలవు. ఈ అమూల్యమైన స్వాతంత్ర్యం కోసం పక్షపాతాలు, తదర్శవిభేదాలు లేక పత్రికలవారంతా కలసి ఒక వేదికమీద కలసి పనిచేయగలిగారు. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దవలసి, ప్రజల పత్రికల సహకారం లేనిదే యుద్ధం చెయ్యలేదనీ, ప్రజలు చాలా మెందుకోసం పోరాడుచున్నారనీ రెలిస్తినేగాని వ్రాణాల్పించవలసి సంస్థగా లేదనీ జనరల్ మెకార్థర్ ఈ మధ్య నొకపాటి చెప్పారు డా॥ శ్రీనివాసన్‌గారి సారధ్యాన మనం ఇంతి సాధించ గలిగాం. వారికృషి ప్రసంశనీయం అందుకుమనం కృతజ్ఞులం.

బ్రెల్వి ప్రసంగం

1-వ పేజీ తరువాయి

రాష్ట్రాలలో కమిటీలు—ప్రభుత్వం

ఈ మహాసభవారు ఇంతవరకూ చేసిన కృషి చాలా యుక్తమైనదనీ కాని, చేయవలసిన కృషి ఇంకా బహుసంగా నుంచున్నదనీ ప్రతిరాష్ట్రంలోను ఏర్పడి యున్న పత్రికా సంపాదక కమిటీ సమర్థంగా వ్యవహరించి పట్టుగా మనము శ్రద్ధ వహించాలి కొన్ని రాష్ట్రాలలో యీ సంవాదకవర్గ కమిటీలు సమర్థంగా పనిచేయటం లేదు. దీనికు కారణం ఆ కమిటీలు తమకుగల అవకాశాలను విని యోగించుకోవలసినదే ఆసక్తితో పనిచేయక పోవుటవల్లకాదు. అట్టి కమిటీలు తమ కొరకు చూచినంగా ఉన్నపని రాష్ట్రీయ ప్రభువులు యీసడించుకొనుచుండుటయున్నూ, ఆ కమిటీలు చెప్పే మాటలను నిర్లక్ష్యంచేసి ఆ కమిటీల యెడల అవ్యక్త ప్రతికూల భావం రాష్ట్రీయ ప్రభుత్వములు కుందుటయే ముఖ్యకారణంగా నున్నది ఈ విధంగా రాష్ట్రీయ ప్రభువులు యీ పత్రికా సంపాదక వర్గము తాలూకు సలహా సంఘములను గ్రహించి యోగపరచుకొనుటకై కృషిచేయుచు లేదనే విషయంలో ఇండియా గవర్నమెంటువారు తమకు జవాబుదారీలేదని తిప్పించుకొనుటకు వీలులేదు. పత్రికా సంపాదకవర్గముతో జరిగిన ఒప్పందికకు సంబంధించిన ఉత్తర యవకరములలో ఇండియా గవర్నమెంటు కూడా, ఒకపక్షమువారైయున్నారు కనుక తమకు వర్తించెడి వ్యవహార బాధ్యతను తాము నిర్వర్తించవలసియున్నది, రాష్ట్రీయ ప్రభుత్వముల వ్యవహారధోరణిని సంస్కరించుటకు ఇండియా గవర్నమెంటు శ్రద్ధవహించాలి. అంతేకాదు ఈ ఒప్పందిక మరతులకు అనుగుణంగా ఇండియా గవర్నమెంటు కూడా వ్యవహరించడం లేదు కొన్ని సందర్భములలో యీ ఒప్పందిక నియమములను పూర్తిగా, ధ్వంసంచేయునట్టి రీతిగా ఇండియా గవర్నమెంటువారు కొన్ని వ్యవహారచర్యలను జరుపుటకు సిద్ధమగుచుండిన సందర్భములలో, యీ అ॥ భా॥ పత్రికాసంపాదక మహాసభ స్థాయిసంఘమువారు వెంటనే పూనుకొని అట్టిది సంభవించకుండా వ్యవహారములను చక్కబరచిరి. స్థాయిసంఘమువారు ఆకస్మికగా పూనుకొని సౌమ్యమార్గంలోనికి ఇండియా గవర్నమెంటును తీసికొని రాక యుండినయెడల, ఒప్పందిక నియమములు వ్యర్థమై యుండేవి.

పత్రికలలో సంపాదకులు ఏవైనా వ్యాఖ్యానములు చేయుటకు స్వతంత్రులైయున్నారనియు, అట్టి సంపాదకీయ వ్యాఖ్యానములను నిరోధించే ప్రభుత్వ నిబంధనలు లేవనియు కొందరు ప్రభుత్వాధికారులు పల్కుచుండిరి కాని, ఇండియా రక్షణ నిబంధనలను పురస్కరించుకొని, పత్రికలలోని వ్రాతలను ప్రభుత్వమువారు నిరోధించుచునే యుండిరి. అట్టి నిరోధములు తాత్కాలికంగా అమలులో ఉండునట్టివే కావచ్చును. అయినప్పటికీ, అవి పత్రికాస్వాతంత్ర్య నిరోధములే గాందీజీ ఉపవాసమునుగూర్చి పత్రికలలో విమర్శిస్తూ వ్రాయకూడదని బొంబాయిగవర్నమెంటు ఉత్తరువుచేసెను. అమృతబజారు పత్రికవిషయములో ఇటీవల గవర్నమెంటు వారు జరిపిన చర్యకూడా ప్రబలనిదర్శనమైయున్నది. కాబట్టి ఏవిషయమునుగూర్చియైనను పత్రికలలో, వ్యాఖ్యానంచేసి విమర్శించే స్వాతంత్ర్యం ప్రభుత్వమువారిచ యాదాక్షిణ్యమునుబట్టి పత్రికలకు ఉంటున్నది కాబట్టి గవర్నమెంటువారు ఏవైనా నిరోధ చర్యలను అమలు జరుపుటకు ఉద్దేశించే యెడల, ముందుగా పత్రికా సంపాదక సభ తరపు ప్రతినిధులతో సంప్రతిస్తూ ఉండవలెను అట్టి సంప్రతింపు ప్రత్యేకంగా నిత్యకృత్యంగా జరుగుచూ ఉండాలి. ఈ పత్రికా సంపాదక సభవారి అభిప్రాయములను గమనించి వారుద్దేశించిన నిరోధ నిబంధనలను సవరించుకోవాలి

వార్తల పరిశీలన

ప్రభుత్వ కార్యవర్గము వారికి రుచించనట్టియు, కంటగింపుగా నున్నట్టియు, రాజకీయ సంబంధమైన వార్తలను, అభిప్రాయములను కొన్నింటిని పత్రికలలో వెల్లడించుటకు వీలులేకుండా అణచివేయుట కొరకై పత్రికా వార్తా పరిశీలనోద్యోగులను కొందరిని నియమించి వారిద్వారా రాష్ట్రీయ ప్రభుత్వములు అట్టి పనిని కొనసాగింపజూచుకొనిరి

ఈ సభవల్ల కలిగిన ప్రయోజనం

ఈ పత్రికా సంపాదక మహాసభవల్ల కలిగిన ఒక గొప్ప ప్రయోజన మిలాగేమనగా, దేశములోని పత్రికా సంపాదకు లందరికీ ఒక విధమైన సహకార సౌహార్దభావము యీ సభ ద్వారా పెంపొందినది. ఈ సభవారు రూపొందించిన సలహా సంఘముల ద్వారా గవర్నమెంటుకు కొన్ని సలహాలను యిచ్చుచుండుటవల్ల గవర్నమెంటువారు తొందరపడి పత్రికలకు వంకిందుగా చర్యలను జరుపకుండా నివారింప గల్గుటయే పత్రికా సంపాదకులకు యీ సభద్వారా కొంతవరకు ఏర్పడింది. పత్రికా సంపాదకులుకూడా నికృష్టులను నసుకటికంటె ఇప్పుడు ఎక్కువగా ప్రభుత్వాధికారులను కొందరు ఉద్యోగులు గ్రహింపగల్గిరి కనుక యీ సభ ఏర్పడుట వల్ల ప్రభుత్వాధికారులకుకూడా కొంత జ్ఞానోదయం కలిగినది.

పత్రికా రచయితల జీవనోపాధులు బాగుపడాలి

ఈ మహాసభయొక్క ప్రప్రథమ ప్రయోజన మేమనగా పత్రికా సంపాదకత్వము మంచి స్థితిలోకి రావాలి. మంచి బుద్ధిసామర్థ్యము గలవారిని పత్రికా సంపాదకులుగా పనిచేయుటకై ఆకర్షించాలి. పత్రికలకు సేవచేయడం లాభకరంగాకన్పిస్తేనే తప్ప తెలివిగలవాళ్లున్నూ సమర్థులైనవాళ్లున్నూ పత్రికా సంపాదకులుగా చేరరు. మనదేశంలో ఏవో కొలది పత్రికా కార్యాలయముల లోతప్ప, మిగిలిన పత్రికా కార్యాలయముల యందు పత్రికా సంపాదకులకు తగిన జీతబత్తెములుగాని, తగిన ఉద్యోగిపద్ధతులుగాని ఏర్పడియుండలేదు. సగటున సాధారణ పత్రికా సంపాదకునకు యివ్వబడే జీతం చాలా హీనంగా ఉంది అదిగాక వారికి పించనుగాని ప్రావిడెంటు ఫండుగాని ఉండడంలేదు అందువల్ల అట్టివానిజీవితం నిరంతర మనోవ్యాకులభరితంగా ఉంటున్నది. కనుక పత్రికల క్షేమాభివృద్ధికొరకై పత్రికాసంపాదకుల విషయములో కనీసమైన స్థిరవేతన ప్రమాణములనూ, వారిపనిపాటుల షరతులవిషయములో కొన్ని స్థిరమైన ఏర్పాట్లను నిర్ధారణ చేయవలసి యున్నది. పత్రికాసంపాదకులు కూడా తమలో తాము సంఘములుగా ఏర్పడి తమ అభివృద్ధికై తాము కృషిచేయవలసియున్నది. ఇంగ్లాండులోవలెనే పత్రికాసంపాదకులుయీదేశంలో కూడా స్వయం కృషిచెయ్యాలి. కాని, పత్రికా ప్రధాన సంపాదకుల క్రింద పనిచేయునట్టి పత్రికారచయితలున్నూ సహాయసంపాదకులున్నూ ప్రధాన సంపాదకుల సహాయము నపేక్షిస్తూ ఉంటారు. కనుక, ప్రధాన సంపాదకులైనవారు అట్టి సహాయమొసంగుటకు బాధ్యులైయున్నారు.

ఇది అనయూస్థ ప్రణాళికలను నిర్వహించెడియుగం. కనుక, పత్రికా సంపాదకవర్గమునకు కూడా ఒక అభయయూస్థ ప్రణాళిక ఎందుచేత ఉండకూడదు? అట్టి అభయయూస్థ ప్రణాళికను తయారు చేయుటకు యీ అఖిలభారత పత్రికా సంపాదక మహాసభ కంటే ఎక్కువ సుర్గుమైనసంస్థ ఇంకొకటి ఏదికలదు? పత్రికానిర్వహణ వ్యాపారం ఇదివరకుకంటే చాలా లాభకరంగా సంపన్నంగా కొనసాగుచున్నా యీ సమయమునకంటే ఎక్కువ అనుకూలమైన సమయమింకొకటి ఏదికలదు?

త్యాగంచేసినవారి ప్రశంస

దేవదాసు గాంధీగారున్నూ, వి॥ ఎ॥ హార్నిమను గారున్నూ, ఏ॥ డి॥ మణిగారున్నూ పత్రికాస్వాతంత్ర్య రక్షణార్థమై ధైర్యము వహించి కష్టములు కొనితెచ్చి ఈ ముగ్గురు పత్రికా సంపాదకులున్నూ చేసిన త్యాగమునకై యీ సభవారందరును ఉప్పొంగుచున్నారు

ఈ మహాసభను నిర్మాణంచేసి దీనిని ఇంతి సుర్గుమైన సంస్థగా సమకూర్చుటకై శ్రీయుత శ్రీనివాసమగారు చేసిన సేవకు వారికి యీసభవారు కృతజ్ఞులై యున్నారు

ఇటలీయుద్ధం:

గ్విస్టోగ్రామం మిత్రవశమైనది

లండను, జనవరి 9 — సాన్ విట్టోరుకు ఉత్తరంగా ఉన్న గ్విస్టో అనే కొండపట్టు అమెరికనుసేన వశమైనది. అమెరికనుసేన పట్టుకొన్న కొండగ్రామం సాన్ విట్టోరుకు అరమైలుదూరంలో ఉన్న ఆ గ్రామంలోని నడిపెలలో జర్మనులు మకాముచేసి యుద్ధంచేశారు. ఇచటనుండి అమెరికనుసేన చియూయియా అను 1200 అడుగుల ఎత్తుగల కొండను పట్టుకొనుటకై పోవుచున్నది. ఇది గ్విస్టోకు వాయవ్యంగా ఉంది. ఇది కానినోకు పోయేమార్గంలో ఉంది.

సెవ్వాలో అనేగ్రామం ఇంకొంచెం ఎగువగా ఉంది దానిమీద అమెరికనుసేన ఇప్పుడు ఫిరంగులను కాల్చుచున్నది. పోర్చియో కొండ వరియలపట్టుకూడా పోరాటం జరుగుచున్నది. ఇది సాన్ విట్టోరుకు 2 మైళ్లు వైరృతిగా ఉన్నది పోర్చియో కొండకు వైరృతిగా 400 అడుగుల ఎత్తుగల సిఫోకొండ కలదు. దానినికూడా ఆక్రమించుటకు అమెరికనుసేన ముందంజ వేయుచున్నది.

ఈవిధంగా అమెరికనుసేన కానినో పట్టణమునకు పోయెడి కొండ కనుమమార్గమును సమీపించుచున్నది.

కెయిరో, జనవరి 9:— అరబ్ సమాఖ్యకై సమాలోచనలు ఆరంభమైనవి నేడుదయం లెబనాన్ ప్రతినిధులు ఈజిప్టుప్రధానితో చర్చించారు.

సిరియా, ఇరాక్ రాజ్యముల ప్రతినిధులు బాగ్దాద్‌లో సమావేశమై సమాఖ్య సంగతి చర్చించారు

కెయిరోలో జరుగబోయే సమాఖ్యమహాసభకు ఈ చర్చలు ప్రాతిపదికలు.

కీ॥ శే॥ రా॥ సా॥ వి. వెంకటసుబ్బయ్యగారు

మదరాసు, జనవరి 10:— రా॥సా॥ చెన్నలకంటి వెంకటసుబ్బయ్యగారు నిన్నరాత్రి 1 గంటకు చెన్నపురి రామస్వామివీధిలో 63 యేండ్లపుడు చనిపోయిరి వారు కష్టంగు హేసులో చాలా కాలం ఉద్యోగిగా నుండి విరమించిరి. శ్రీ మానానందస్వాములవారు యీతని భక్తికి మెచ్చి "భక్తపోషణ" అనే బిరుదం వారికిచ్చిరి. భార్య, ఒక కుమారుడు ఒక కుమార్తె పలుబంధుమిత్రులు వీరిమరణమునకు దుఃఖించుచున్నారు.

ప్రకటన

బెజవాడలో 13-వ ఎల్. ఐ. ఎం. మహాసభా ఆహ్వాన సంఘాధ్యక్షునికి ఎల్ ఐ. ఎం. లందరును తమతమ అడ్రసులను ది 20-1-44 వ తేదీలోపుగా పంపుకొనవలెనని కోరబడుచున్నారు.

సుప్రసిద్ధ
ఆయుర్వేదౌషధములు
ఆరోగ్యసుధ-సెగ, సవాయి వ్యాధులకు
ఆనందసుధ-బలహీనత, సమస్త వ్యాధులకు
ప్రమేహసుధ-సమస్త శుక్ల నష్టములకు
రత్నసుధ-చర్మవ్యాధులు, రక్తవ్యాధులు
ప్రదరామృతము-స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు.
N.B. ఇవి గాక ఇంకను సూపద్ద 250 రకముల మందులు, మా వైద్యగ్రంథములు కలవు.
వలయువారు —
డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్సు, రాజమండ్రి.

ఉచితము

మా మినర్వాగోల్డు అందరికి తెలియజేయుటకుగాను 6 తులా న్యూగోల్డు, ఒక జత దెవిపోసులు, ఒకజత గాజులు, 2 ఉంగరములు మొదలయిన సెట్టుగల కాంపిల్సు, యీ స్కీంపునకర్యం తీసివేయకముందే తీసికొనువారికి యివ్వదలచినాము. ఇది బంగారు గీటురాతిమీద అలుబంగారంవలె మెరుస్తుంది, దానితో కలుపుటకు వీలుగా నుండును. సచిత్ర క్యాటలాగు, పూర్తి వివరములు జాబితిరు. 8 (2-56)
NEW GOLD SUPPLY CO,
P. B. 39, Amritsar.

గనో కెమికల్
అన్ని సెగలకు
(మందుల స్టోర్సులలో)

శతమూలికాదిలేహ్యము. &
లోహభ్రకసింధూరము

సమస్తసుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల యుపయోగాలకు, పురుషులకు లు మాత్రమే ఆంధ్రదేశమంతటా మా ప్రాంతాలు కలవు. ప్రత్యేకమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు కలవు.

శ్రీ భుజంగరావైద్యశాల, తాళ్లపేట, మచిలీపట్నము.

రెక్రూటుమెంటు

దిగువపాటిలో రెక్రూటుమెంటుకు అభ్యర్థులుగావలె కెరెట్టు చేసుకొనుటకు, బెంగుళూరు, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు యీ క్రింది పట్టణములకు ఆయా తేదీలలో విచ్చేయుదురు

1 రాయల్ ఇండియన్ నేవీ. 2 ఇండియన్ ఆర్మీ. 3. ఇండియన్ ఎయిర్ ఫోర్సు. చేరడముతోటే, మంచి జీతముతోపాటు బోనస్సు, రుసుములు, ఉచిత ముగా యివ్వబడును.

అభ్యర్థులు తమతమ విద్యాధికతల యోగ్యతాపత్రములతో హాజరు కావలెను

పట్టణములు	సందర్శించు స్థలము	తేదీలు
హోసపేట	రెక్రూటింగు ఆఫీసు	జనవరి 13
రాయదుర్గ	ఇన్‌స్పెక్షన్ బంగళా	జనవరి 14, 15 ఉ॥
బళ్లారి	ట్రావెలర్సు బంగళా	జనవరి 15 మ॥ 16, 17
గుత్తి	ఇన్‌స్పెక్షన్ బంగళా	జనవరి 18 ఉ॥

మైసూర్ పెయింట్లు
వాడుడు
(షెలాక్ అండ్ ఆయిల్ పెయింట్లు)

తయారుచేసినది

మైసూరుగవర్నమెంటు లాక్&పెయింట్ వర్క్సు

వాడుట సులభము. చాలకాలము మనును.

మంచి అందమునిచ్చును.

వివరములకు

ఆఫీసర్ – ఇన్ – ఛార్జి

మైసూరు గవర్నమెంటు లాక్&పెయింట్ వర్క్సు,

ఎడిగ, మైసూరు.

జమ్మి వెంకటరమణయ్య అండు సన్స్

మైలాపూరు, మద్రాసు. హెడ్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లక్నో, తిరుచినాపల్లి, బెజవాడ, విజయనగరం.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిః (Reduced) వాడాల, బొంబాయి 15 సెల్సుడిపో 21 బేరక్స్ట్రీట్, కోటి మద్రాసు

క్షామకేంద్రాలలో చౌకధరకు ధాన్యవిక్రయం

బీదలకు వస్త్రదానం

దేవాధిపతుని కృషి ఫలితాలు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, జనవరి 7 — శ్రీయుతులు సంస్థానకార్యదర్శి వెంకటప్పయ్యపంతులు గారికి సంక్రాంతి సందర్భముగా నా ప్రాయము లిపుచ్చిరి

ఈ తాలూకాలో కడు నీచులగు వారికి చౌకగా ధాన్యమును విక్రయించుటకై (అనగా బజారులో దరియాయను ఎంతధాన్యము కొనునో అంతకంటె నాకా శీఘ్రకముగా ధాన్యము అమ్ముటకై) యిప్పటికి 19 వేల మూటాయల జొన్నలు గరిసెల వంటి స్టోర్సులలోను, వారు నిద్దించిన వారి దగ్గరను కొనబడినవి. ఈధాన్యము 1226 బస్తాలైనవి ప్రకృతము ఓబళాపురము, కుంటముద్దకేంద్రములకు ఈ ధాన్యాన్ని త్వరలో పంపు ఏర్పాట్లు చేయబడినవి. ఎంత యాలస్యమైనను ఒకవారములో ఆస్థలములకు చేరవచ్చును ఈ యూరి 400 బస్తాలు జొన్నలు 6600 రూపాయలకు కొని తాడిమర్రికి పంపబడును.

ఉమాకేంద్రములలో పంచిపెట్టుటకై ప్రభుత్వమువారి చిట్ట నిలువచేసిన ధాన్యమును కొను విషయమునూర్చి రెవిన్యూబోర్డు వారితో వ్యవహారము జరుపబడుచున్నది. గవర్నమెంటే కొట్టులలో ధాన్యమును కొను సందర్భమున వ్యాపారులు పోటీపడుచుండుటచే అనుకొన్నంత పైకముకంటె నెక్కువగ ఈ నెలలో యీ వలసివచ్చినది. ఇట్లు జరుగనీయక ప్రభుత్వమువారు కో-ఆపరేటివ్ స్టోర్సులకు, బజారు నెలలకంటె చౌకగా బీదలకు ధాన్యము విక్రయించుచున్న సంఘములకు, పోటీలేకుండునట్లు ధాన్యము లభించునట్లు చేయుట యత్యావశ్యకము లేకున్న ధాన్యముల వలలు మితిమీరి తగిన విధముగా బీదలకు సాయముచేయ వీలులేకపోవచ్చును.

రాయలసీమ ఔమహాయకసంఘమువారు ఈ తాలూకాలో ప్రకృతము ఓబళాపురము, తాడిమర్రి, కుంటమద్దియను 3 కేంద్రముల నేర్పాటుచేసినారు ఈ కేంద్రములకు 6 మైళ్లలోపల నున్న గ్రామములలో 500 కుటుంబములలో 8 వేల మందికి ఒక నెల మాత్రము ఒక శేరదనముగా ఆహారధాన్యము విక్రయింపబడును ఇందుకై కడు బీదలనువారిపేర్లు వ్రాయబడిన కేవలింగ్ కార్డులు తయారు చేయబడుచున్నవి 2, 3, దినములలో ఈ పని ముగియును.

వస్త్రదానం

బొంబయి రాయలసీమ ఔమనివారణనిధి మండి కొనినట్టియు, అచటదాత లుచితముగా నిచ్చినట్టియు వస్త్రములు రాయలసీమలో వేరు వేరు జిల్లాలకి క్రిందివిధముగా పంపబడినవి.

బళ్లారిజిల్లాకు (శ్రీ తిమ్మప్పశ్రేష్ఠిగారికి) చీరలు 1000, దోవతులు 800, పిల్లలచొక్కాలు 500

కడపకు (శ్రీమతి రామసుబ్బమ్మగారికి)- చీరలు 197, దోవతులు 50, పిల్లల చొక్కాలు 180.

చిత్తూరుకు (శ్రీ టి. ఎన్. రామకృష్ణారెడ్డిగారికి)– చీరలు 297, దోవతులు 100, పిల్లల చొక్కాలు 180.

అనంతపురము జిల్లాలో సంబ్యాల పత్తికొండ తాలూకాలకు (శ్రీ రాజా పెద్దసుబ్బరాయడుగారికి)–చీరలు 500, గోవతులు 150, పిల్లల చొక్కాలు 250.

అనంతపురమునకు(శ్రీ వెంగళ్రాయ శ్రేష్ఠిగారికి)అనంతపురమున నుత్తి తాలూకాలకై– చీరలు 550, దోవతులు 150, పిల్లల చొక్కాలు 180.

ధర్మవరమునకు (శ్రీ కలువల విన్నారాయడప్పగారికి)– చీరలు 347, దోవతులు 100, పిల్లల చొక్కాలు 240

హిందూపురమునకు (శ్రీ దొంతి ఫేమయ్యగారికి)—చీరలు 297, దోవతులు 150, పిల్లలచొక్కాలు 270

ధర్మవరమునకు బొంబయినుండి పంపబడిన వస్త్రముల మూటలు ఇపుడిపుడే వచ్చినవి. చాల దూరప్రదేశమునుండి ఉదారాశయములతో పంపబడిన యీ వస్త్రములు అర్హులగువారికి మాత్రమే పంచిపెట్టుటకై యచటి పెద్దలు శక్తికొలది ప్రయత్నించి సద్వినియోగమగునట్లు చేయుట కర్తవ్యము. బీదవారికు నిచ్చినవారికి కాక యితరులకును సహాయము లభించునట్లు చూపవలెను పై వస్త్రము లాయాస్థలములు చేరుటకై అయిన వ్యయమును గూడ బొంబయివారు భరించినారు. ఇది సక్రమముగా పాత్రులగువారికి మాత్రమే పంచిపెట్టుట స్థానికుల విధియై యున్నది.

చరఖాసంఘ కార్యదర్శిరాక

ఆంధ్ర చరఖాసంఘ కార్యదర్శి శ్రీ వేమూరి నారాయణమూర్తిగారి చిరకాలికి 3 దినముల క్రింద విచ్చేసి శ్రీ సంగులుగారి ప్రోత్సాహముతో బొంబాయి అఖిలభారత జాతీయ మహిళా సంఘమువారిచ్చిన 10 వేల రూపాయలు విరాళములు కాట్నపట్రమై ఉపయోగించుటకై స్కీమును ఏర్పరచుదున్నారు. సహకారికను బొంబాయి అఖిలభారత జాతీయ మహిళా సంఘమువారికి బంపవలసి యున్నదనుట పొందనవలసిన నిధి అనులులోనికి తీసికొనిరాబడును.

మైసూరు రాష్ట్ర వైశ్యసభలు

వైశ్యయువజనమహాసభ తీర్మానాలు

(మా విలేఖరి టెలిగ్రాము)

నింతాసుణి, జనవరి 8 — మైసూరు రాష్ట్ర యువజన మహాసభ వచ్చిన ప్రతినిధులు ప్రేక్షకులసంఖ్య అత్యధికంగ వుండెను మహాసభ జయప్రదంగ జరుగవలెనని కోరుచు మైసూరు శాసనసభ అధ్యక్షులు డి హెచ్ నంద్రశేఖరయ్యరు, శ్రీమతి మంగూరు రత్నమ్మ, కొల్లా విశ్వనాథం గుప్త, రావుబహదూరు ఆ. కుటుంబరావు, బి. వెంకటనరపతిశెట్టి, కొంతరాజ శెట్టిగార్లు మరి అనేకమంది ప్రముఖులు సందేశములు పంపిరి.

చిత్రపటముల ఆవిష్కరణము

శ్రీ రావుబహదూరు భగవంతం గుప్తగారియొక్కయు, శ్రీ లక్ష్మీనరసింహ సోమయాజులయొక్కయు చిత్రపటములను మైసూరురాష్ట్రీయ వైశ్యయువజనమహాసభలో శ్రీయుతులు శిఖరం, కోటీశ్వరగుప్తగారు (బెంగుళూరు) ఎం. వి గోపాలు (సేలం) గార్లు ఆవిష్కరణము గావించిరి.

తీర్మానాలు

కస్తూరిబాయి గాంధిని ప్రభుత్వమువారు వెంటనే విడుదలచేయవలెననియు, మైసూరు సంస్థానంలో తెలుగు మాట్లాడువారున్న స్థలములలో కన్నడంతోపాటు తెలుగు పాఠశాలలను సంస్థానప్రభుత్వంవారు స్థాపింపవలెననియు, మైసూరు ప్రభుత్వంలో వైశ్యులతరఫున ఒక మంత్రిని నియమింపవలెననియు, ప్రతి వైశ్యుడు విధిగ ఖద్దరు ధరింపవలెననియు తీర్మానములు గావింపబడెను.

సంగీతంలోను, వక్తృత్వంలోను జరిగిన పోటీలలో ఉత్తీర్ణులైనవారికి బహుమతులివ్వబడెను

శ్రీ దోనా వెంకటస్వామి గుప్తగారి అష్టావధాన ప్రదర్శనం జరిగెను.

మహిళాసభ

మహిళామహాసభలో శ్రీమతులు ఓలేటి నాగలక్ష్మమ్మ (మదనపల్లి) కోటా సీతమ్మ (నెల్లూరు) దరిశి సుబ్బులక్ష్మమ్మ (నెల్లూరు) గార్లుపన్యసించిరి.

పోటీలలో గెలచిన బాలికలకు స్త్రీలకు బహుమతులు పంచిపెట్టబడెను.

అధ్యక్షురాలి అంత్యోపన్యాసముతో మహాసభ ముగిసెను.

చీరాలలో 3 లక్షల గజములగుడ్డకు సీలు

చీరాల, జనవరి 9.— చీరాలలో యిప్పటివరకు సెక్సైలు అధికారులు షమూరు 40 నూలు కొట్లు 270 వస్త్రముల దుకాణములు తనిఖీచేసిరి ముద్రవేయబడని గుడ్డలు 8 లక్షల 14 వేల గజములును, 340 రతుల నూలున్ను యిప్పటికి సీలుచేసినట్లు నమ్మకముగా తెలియుచున్నది. రేగు, నూలు, వస్త్రములు, విదేశసరుకు చేసేతసరుకు సీలుచేయబడలేదు. అధికార్లు యింకను పాపులు తనిఖీ చేయుచున్నారు. జిల్లాలోని వివరములు యింకను రాలేదు.

ఎల్. ఐ. ఎం. కాన్ఫరెన్సు ఆహ్వానసంఘం

పోరంకి, జనవరి 6 — బెజవాడలో ఫిబ్రవరినెల 12,13 వ తేదీలలో జరుగనున్న రాష్ట్ర ఎల్. ఐ. ఎం. మహాసభకు అన్నిఏర్పాటులు గావింప కృష్ణాజిల్లా ఎల్. ఐ. ఎం. ఆపోసిడేమను సన్మాన సంఘంగ ఏర్పడినది. సన్మానసంఘానికి రా. వై. సూర్యనారాయణరావుగారు అధ్యక్షులునను, రా. వి. రాజారావుగారు కార్యదర్శిగను వై కొండలరావు, యన్ హనుమంతరావుగార్లు సహాయకార్యదర్శులుగను ఎన్నుకోబడిరి. మహాసభతోపాటు ఒక ప్రదర్శనంకూడ జరుగును

అయితానగరప్పాలెం కూసీకేసు

తెనాలి, జనవరి 7 — తెనాలి అయితానగరప్పాలెం కూసీకేసు సందర్భంలో (1) కన్నెగంటి జడ్డయ్య, (2) కన్నెగంటి వెంకటరాయుడుగార్లను తెనాలి ఫస్టుమేజిస్ట్రేటుగారగు వీరగంధం ఆదిశేషయ్యగారు పిలారించి రెహన్సుకు కమిటిచేసిరి

శ్రీ పుసుంబాక శ్రీరాములుగారి పెరోలు పొడిగింపు

తెనాలి, జనవరి 7 — కాంగ్రెసు నాయకులు శ్రీ పుసుంబాక శ్రీరాములుగారి పెరోలు జనవరి 7 వ తేదీ నుండి తిరిగి రెండువారములు పొడిగింపబడినది శ్రీరాములుగారు కంటివైద్యం నిమిత్తం ప్రస్తుతం తెనాలిలో నున్నారు.

ప్రకటనలు

బెజవాడ డి॥ ము॥ కోర్టులో
O S 632/39 E. P 42/43

వాదులు:-శ్రీ రాజా సూరాసేని శ్రీకృష్ణారావుబహద్దరు జమీందారుగారు వగైరాలు.

ప్రతివాదులు:-కొమరశ్రీరాములపంతులుగారు, ప్రొప్రయిటరు ఆఫ్ దామలూరు వారులు గార్ల తరఫున చేసిన ప్రకటన

ఈ దిగువ షెడ్యూలు దాఖలా దామలూరు గ్రామమున్ను, సదరు గ్రామ లంక భూములన్ను, వాదిగారికి రావలసిన ఈ నెంబరు డిక్రీ బాకీక్రింద సదరు హైకోర్టువారివల్ల బంజమూరి కుముదవల్లి అమ్మాళ్ వగైరాల పేర ప్రతివాదిగారు 5 4-40 న వ్రాసిన తనఖా బాకీకి లోబడి 31-1-44 తేదీన వేలం చేయబడును. గనుక సదరు వేలం పాటలో పాటపాడుకొనదలచినవారు ఆ రోజున 11 గంటలకు సదరు కోర్టువారి యెదుట హాజరై పాటపాడుకొనవలెను.

షెడ్యూలు

దామలూరు గ్రామమునకు హద్దులు.

1. తూర్పు కొటికలపూడి గ్రామ పొలిమేర. దక్షిణం దామలూరు గ్రామం తాలూరు కృష్ణానదీ పాతమైన భూమిన్నీ, సాగు లాయఖులంక భూములున్ను పడమర నైఋతి బొండరీ ఉత్తరం చిలుకూరు, కొచవరం గ్రామముల పొలిమేరలు. ఈ హద్దుల మధ్యస్థమైన, షుమారు యు 673.50 ట్లున్ను

2. దామలూరు గ్రామం తాలూరు కృష్ణానదీ పాతమైన భూమిన్నీ, సాగులాయఖులంక భూములకున్ను హద్దులు. తూర్పు కొటికలపూడి గ్రామ పొలిమేర. దక్షిణం నుంటూరు డి॥ వైకుంఠపురం, హరిశ్చంద్రపురం గ్రామముల పొలిమేరలు. పడమర నైఋతి బొండరీ. ఉత్తరం దామలూరు గ్రామ కరువం స్థలమున్ను డొంకలన్ను రయితీధీనం భూములున్ను ఈ రెండవ అయిటంలో హద్దుల మధ్యస్థమయిన్ను కృష్ణానదీ పాతమైన భూమిన్నీ సాగులాయఖులంక భూములున్ను కలసి యు. 1000 ఆ మీదట మరి ప్రతివాదిగారి తాలూకు సగం వంతు జాబితా టు హక్కు గల యు 500 ఆ కృష్ణానదీ పాతమైన భూమిన్నీ సాగులాయఖులంక భూములున్ను.

బెజవాడ, 24-12 43. } పి. సాంబశివరావు, వకీలు.

కీ॥ శే॥ కాశీనాథుని నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

వలయువారు

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

డి సర్కార్సు అగ్రికల్చరల్ డెవలెప్‌మెంటు కార్పరేషను లిమిటెడ్, నర్సాపురం.

ఈ సంవత్సరమునకు 23 వ జనవరి మాటింగు 1-2-44 నేడీలు మధ్యాహ్నం 2 గంటలకు కంపెనీయొక్క రిజిష్టర్డు ఆఫీసులో (హైస్కూలువారి కిటికీ కంపుమర్తివారి మేడ మీద) జరుపబడును (1) డైరెక్టర్ల రిపోర్టు, (2) బ్యాలెన్సుషీటు ఆమోదించుట, (3) ఆడిటరు ఎన్నిక, (4) డైరెక్టర్లను ఎన్నుకొనుట, (5) ఫైనలు డివిడెండు డిక్లేరు చేయుట, (6) యితర సంకీర్ణ డైరెక్టర్లను మాటింగు ఫీజు యేర్పాటుచేయుట వగైరా విషయములు చర్చింపబడును.

(2) 1352 ఫసలీకి, భారం మేనేజరుగారికిని లేదా మేనేజింగు డైరెక్టరుగారి భార్యగారికిని రు 3794-8-0 లు చదువునుగా లెక్కయనకొనుట యిచ్చుటకును లోగడ యిచ్చిన మెత్తములు ఆమోదించుచూ స్పెషల్ రిజల్యూషన్‌గా గాంక్షన్ చేయుటకు డైరెక్టర్లు సిఫార్సు చేసిరి.

డైరెక్టర్ల అనుమతిని,
(సం.) చ॥ రాయిజీర్ వేజీ,
మేనేజింగు డైరెక్టరు.

నర్సాపురం 10-1-44

వసంతకుసుమాకరము

మధుమేహము, రాచకురుపులు, జీర్ణసుఖవ్యాధులు, ఉష్ణనష్టము, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకసుమవ్యాధులకు, బాగుగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు బాగుబడి ప్రఖ్యాతి గాంచినది. 1 తులము రు. 20-0-0 కేతులాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు

"అలిరాక్సు"

సింతెటిక్ యెమెరీ

"అలిరాక్సు" సరిసాటైన యెమెరీ

తయారుచేయువారు—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P. O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్కృష్టతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమనదగినదిగా కాబట్టిన్నను, దానితో సమానముగా తరిగెంపబడినది ఇతర రకములు మిలీటరీ యెమెరీకన్నను నిక్కచి మేలైనది.

"అలిరాక్సు" ఇండియా గవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటువారు, ఇండియన్ రైల్వేలకు సప్లయి చేయబడుచున్నది. ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd
P. B. No. 42, MADRAS.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్తుబీచిరోడ్ - మద్రాసు.

లోకల్ ఆఫీసులు:
ఎస్ప్లనేడ్, మౌంటురోడ్డు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగరు, పురసవాకం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు సబ్ ఆఫీసులు కలవు.

అనుమతి పొందిన మూలధనము	రు. ఒకకోటి
ఇస్యూచేయబడి, చందావేయబడిన మూలధనం	రు. 60,00,000
చెల్లించిన మూలధనము (1-11-43)	రు. 28,80,000
రిజర్వు ఫండు	రు. 29,00,000

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు. 5/- లనుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవమీద వడ్డీ సాలుకు 2% చొప్పున యివ్వబడును.

ఎన్. గోపాల అయ్యర్, శెక్రటరి.



మీరు 'పి ఎస్ జి' మార్కు చూచినప్పుడెల్లను, అది కేవలము ఇండియన్ ప్రొడక్టని విశ్వసింప వచ్చును. ప్రతి భాగము 'పి ఎస్ జి' వర్కు షాపులో చేయబడి ఖచితముగా పరీక్షింప బడినది.

ఇచట 'పి ఎస్ జి' ప్రొడక్టులలో కొన్ని చూపబడినవి. అవి చేయవలసిన పనులకు నిర్మాణములోను డిజైనులోను గొప్పరకమునకు చేరినవై యున్నవి. సమస్తమైన భాగములకు యీ ప్రొడక్టులు స్వకీయముగా ఆధార భూతములై యున్నవి.

మా ప్రొడక్టుల క్యాటలాగునకు వ్రాసి తెప్పించుకొనుడు.



పి.ఎస్.జి.&సన్సు ఛారిటి ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్ కోయంబత్తూరు ద ఇండియా

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎన్‌స్లనేడ్, మద్రాసు.

ఆమె కోసం రూ. 10 లను రూ. 15 లు చెయ్యండి!

ఇప్పటినుంచి పన్నెండేళ్లకు ఈ చిన్న పిల్లకు పెళ్లియీడు వస్తుంది ఆమె తండ్రి దూరదృష్టికలవాడు కాకపోతే పెళ్ల ఖర్చులకోసం, ఇవన్నీ గాక, కట్నంకోసం, అప్పుచ్చే పాపులకాడ చేతిలో చిక్కుకోవచ్చు.

వివేకవంతులయిన తల్లిదండ్రులు, భవిష్యత్తులో తలుకు ఇట్టి ఖర్చులు వచ్చిపడతవని ఊహించి ముందుగానే డబ్బు నిల్వ చెయ్యడం ప్రారంభిస్తారు. అటువంటి తల్లిదండ్రులకు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టుబడి పెట్టడం చాలా ఉపయోగం. ఈ నాడు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద రూ 10 లు. పెట్టితే 12 ఏళ్ల తర్వాత దానివిలువ పూచీగా రూ 15 లు. అవుతుంది ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు ప్రతి పెట్టుబడిదారున్నూ రూ 5 000/- లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును దానికి ఎటువంటి భయమూ లేదు ఇంతేకాదండీ, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను, అవసరమైతే మొదటి మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు.

ఇప్పుడు మీ కుమార్తె పేరున నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కొనండి, ఇందువల్ల ఆమె పెండ్లిసమయంలో మీకు చేకూరేవిధంగా ఇవ్వగల కట్నంకన్నా 50% ఎక్కువ కట్నం ఇవ్వగలుగుతారు.

లాభానికి, భద్రతకు

మీరు నిల్వచేసిన ధనమంతా

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద

పెట్టుబడి పెట్టండి

వేడే ప్రారంభించండి!

రిజిస్ట్రేషన్-తెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లక్నోలో, యు. పి. పోస్టు మాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిఫెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీస్ క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం అయిపోయినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ దగ్గరి పోస్టాఫీసులో తెలుసుకోండి.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంక్ వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 416.TG

గుంటూరు నారదా నికేతము

సంక్రాంతిభిక్ష – మద్రాసు పౌరులకు విజ్ఞప్తి

మునగాలరాజు, సర్ సి. రామలింగారెడ్డి, పున్నవ లక్ష్మీబాయమ్మ, నడింపల్లి వంకట లక్ష్మీనరసింహారావుగార్లు ఈక్రింది విజ్ఞప్తి గావించుచున్నారు —

జాతీయపద్ధతులమీద స్త్రీలకు ఉన్నతవిద్య గరపుటకుగాను 20 సంవత్సరములనుండి శ్రీ శారదానికేతన మను పేర ఒక గురుకుల విద్యాలయము గుంటూరులో స్థాపించబడి పనిచేయుచున్నది. ఇచ్చట సంస్కృతము, తెలుగు, సంగీతము, హిందీ, ఇంగ్లీషు, చేతిపనులు, గృహవైద్యము, మొదలగునవి నేర్పుచున్నారు ఇందు ఇతర బాలికలతోబాటు వితంతువులు, హరిజనులు, ఆర్షనులు, ఎరుకలు మున్నగు నెగ్యూలు తరగతి బాలికలు, ఆంధ్రదేశముయొక్క వివిధ భాగములనుండి వచ్చి గురుకులవాసము చేయుచు చదువుకొనుచున్నారు స్థాపకులగు ఉన్నవ లక్ష్మీనారాయణ, లక్ష్మీబాయమ్మ గార్లు సంక్రాంతిదినములలో మదరాసులో చందాలు వసూలు చేయుటకు వచ్చియున్నారు స్త్రీవిద్యాభిమానులు యథాప్రకారముగ వారికి తోడ్పడ గోరుచున్నాము.

చీరాలలో పోలీసు రిజర్వు పహరాతో వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

చీరాల, జనవరి 8 —

వైకుంఠఏకాదశి ఉత్సవములు మొన్నను, మొహరం ఉత్సవములు నిన్నను చాలా శాంతముగను జయప్రదముగా జరిగినవి. సాయుధులైన పోలీసుభటులు కారులో ఎక్కి గ్రామమంతయు పహరా యిచ్చినారు కాని ఏమీ తొందర్లు జరుగలేదు. ఈ రోజున రిజర్వుదళము గుంటూరు వెళ్లిపోయినది.

ధర్మవరం

జనవరి 8:—నిన్నటిదినము ముక్కోటి యేకాదశోత్సవసందర్భమున శ్రీ చెన్నకేశవస్వామి గరుడోత్సవము ప్రశాంతముగా జరిగినది. మొహరముపండుగ లగుటచే అధికారులు సర్మకర్తలు ఒక నిర్ణీత కార్యక్రమ మేర్పరుచుకొని సామరస్యముతో నీ యుత్సవము జరిపిరి.

తాడిపత్రి

జనవరి 8—స్థానికాధికారులు వైకుంఠ ఏకాదశినాడు ఉత్సవము జరుపుకొనుటకు హిందువులకు లైసెన్సు ఇచ్చియుండిరి. జిల్లా కలెక్టరు సబ్‌డివిజనలు మాజిస్ట్రేటు ఆనాడు ఈనగరమున కాంపుచేసిరి పోలీసు అధికారులు ఉత్సవమువెంట వచ్చిరి. ఎట్టి తగాదాలేకుండా ఉత్సవం జరిగిపోయినది.

ధర్మవరానికి క్రిమిశాస్త్రజ్ఞుని రాక

ధర్మవరం, జనవరి 8—

కడప ప్రధానస్థలములుగాగల ప్రభుత్వ క్రిమిశాస్త్రజ్ఞుడు శ్రీ ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యముగారు రెండుదినము లిచ్చట మకాంవేసి ఆముదములు జొన్న రాగిపైర్ల క్రిములను పరిశీలించి కొంతమందికి తన్నివారణోపాయముల దెల్పి నిన్న నిచటనుండి పెనుగొండకు వెడలిరి. వీరివంట ప్రకృతము ధర్మవరము పెనుగొండ తాలూకాల చార్జిలోనున్న వ్యవసాయశాఖోద్యోగికూడ నుండెను.

పత్రికలు_స్వాతంత్ర్యం

యువజనుల సన్మానానికి బ్రెల్వీగారి జవాబు

మదరాసు, జనవరి 10 —

మదరాసు యువజన సంఘంవారు పత్రికా సంపాదకులకు వుడులండ్సు హోటలులో నిన్న సాయంకాలం జరిపిన విందులో గౌ॥ వి శ్రీనివాసశాస్త్రిగారు ఉపన్యసించుచు, పత్రికలకు స్వాతంత్ర్యం అరికట్టబడినపుడు సంక్షోభావముచూపి, ప్రభుత్వంతో పోరాడి జయించిరని అభినందించిరి.

సంపాదకుల సభాధ్యక్షులుగ నుండిన కె. శ్రీనివాసనుగారు సౌమ్యమార్గమున, రాజీపద్ధతులతోనే కార్యం సాధించిరనియు, యిప్పుడధ్యక్షులయిన బ్రెల్వీగారుగూడ అట్లే చేయుదురని నమ్ముచున్నానని.

బ్రెల్వీగారి జవాబు

బ్రెల్వీగారు సన్మానపత్రమునకు బదులు చెప్పుచు దేశస్వాతంత్ర్యోద్యమమునందు ఇండియాలో పత్రికలు పూర్తిగ తోడ్పడలేదని ఒక అపోహ ప్రబలినదనికి (శ్రీ శాస్త్రిగారు - నేనెపు డాపాట వినలేదు-(నవ్వు) స్వాతంత్ర్యంలేని దేశంలో పత్రికలు స్వాతంత్ర్యం కలిగియుండజాలవు. అందులో ప్రభుత్వానికి సర్వనియంతృత్వాధికారాలున్నపుడు పత్రికలను నిర్వహించుట చాలకష్టం 1940 వరకు భారతీయ పత్రికలు శత్రువుకుపయోగపడు సమాచారం ప్రకటించకుండుటకు అంగీకరించినవి. తరువాత పత్రికల నోరు మూయుటకు ప్రభుత్వం ప్రయత్నించినపుడు ఆంగ్లో ఇండియను పత్రికలు జాతీయ పత్రికలు కలసి ప్రతిఘటించినవి. ప్రభుత్వంవారు దేశంలో రాజకీయ చర్యలను అణచివేయుటకు పత్రికలను ఉపయోగించదలచిరి పత్రికలు యుద్ధకృషి చేయుటకు యిష్టపడుచున్నవి గాని, దేశంలో న్యాయమగు రాజకీయాందోళనను అణచివేయుటకు అంగీకరించలేదు. ప్రస్తుత కాలంలో ఎంతవరకు స్వతంత్రంగా నుండవచ్చునో అంతవరకు స్వతంత్రంగా నున్నవిగాని, ప్రభుత్వానికి దాసిలుగ్గి యుండలేదు అని బ్రెల్వీగారు తెలిపిరి

తమిళనాడు పత్రికా రచయితల మహాసభ

మదరాసు, జనవరి 10 —

నిన్న మధ్యాహ్నము తమిళనాడు పత్రికారచయితలసభయందు ఉద్యోగములందున్న పత్రికా రచయితల వృత్తిమర్యాదల గూర్చిన ప్రణాళిక తయారుచేయుట కొక ఉపసంఘము, వారికనీసవేతనాలు, ప్రావిడెంటుఫండు, పింఛనులవు భీమాసౌకర్యాలనుగురించి నిబంధనలు తయారుచేయుట కొక ఉపసంఘము నియమింపబడినది. పత్రికలందు ఉద్యోగులుగనున్న రచయితల సహాయనిధి యొకటి స్థాపించ తీర్మానించబడెను. కొందరు పత్రికల యజమానులు బోనసులు, కరువుభత్యాలు యిచ్చినందుకు అభినందించుచు యింకను యివ్వని యజమానులుగూడ త్వరగా అట్లు చేయవలెననిరోరుచు వేరొక తీర్మానంగావించబడెను.

దక్షిణ ఇండియా అంతకు ఒక పత్రికా రచయితల ఫెడరేషను ఉండాలని ఆంధ్రపత్రికా రచయితల కార్యవర్గంవారు గావించిన తీర్మానం అంగీకరించుచు, ఆంధ్రసంఘ ప్రతినిధులతో చర్చింప తమ కార్యవర్గమువారిని అభినందించుచు వేరొక తీర్మానం గావించబడెను

మదరాసు ధరలు

వేరుసెనగ

మదరాసు, జనవరి 10 —

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)		
క్రొత్తరకం మెషిన్ పప్పు		
,, ఆఫీసురకం	72-2-0	73-4-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌను గలది 1-కి చెక్కురకం		159-0-0
ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో సహా రూ		165-10-0
పెంకాయనూనె 38 పౌను గల డబ్బా 1-కి		18-12-9
కొబ్బరికాయలు (సిలోను రకం)		
,, 1100 కి రు	150-0-0	160-0-0
రెండోరకం డిటో	80-0-0	100-0-0
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌను గలది 1-వ రకం		213-0-0
చక్కెర		
కాన్పూరు	45-15-3	47-1-0
స్వదేశీ మిల్లునూలు		
మదరాసు, జనవరి 10 —		
జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు అ పై.		
64/2 నిప్పాన్ చిలవరకం		37-8-0
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు		16-1-0
40 నెం (5పౌ॥కట్ట)బూడిదెరంగు		11-11-0
60 నెం (5 పౌనులు) బూడిదెరంగు		21-5-0
80 నెం (5 పౌనులు)		30-14-0
(కోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కంబోడియా (10 పౌ॥ కట్ట)		15-2-0
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)		15-10-0
40 నెం కామధేను (10 పౌ॥)		22-11-6
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌను)		22-9-0
60 నెం యస్ కొతారి(1 వ రకం)		21-11-0
80 నెం పయనీరు (5 పౌనులు)		32-4-0
80 నెం		31-0-0
100 నెం పయనీరు		42-8-0
,, ఇతర రకాలు		38-0-0
28 నెం (10 పౌ)		స్టాకులేదు
30 నెం ,,		19-8-0
20 నెం ,,		19-10-0

ఉపవాసదీక్ష.

భోజనానంతరం కడుపులో మంట, బరువుగా నుండుట, బిగపట్టినట్లుండుట ఇవన్నీ పాలారణంగా కడుపులో చేరిన ఆమ్లసంబంధమైన వస్తువు అది ఆహారాన్ని పులుపరుస్తుంది బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia ను తీసుకుంటే, అది కడుపులో నిలిచిన ఆమ్లాన్ని పీల్చివేసి మీ బాధను నివారిస్తుంది. పొడ్లుగానూ, బిళ్లలుగానూ దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

రీగల్ వండర్ స్టోన్

సాటిలేని రేజర్ బ్లేడ్ షార్పెనర్

* క్రొత్త రేజరుబ్లేడ్ ఖర్చు తగ్గించును.
* కొలది క్షణాలలోనే బాగుగా పదును పెట్టించును
* మీ జీవితకాలమంతా పనిచేస్తుంది.
* సంరక్షణ ఖర్చు లేమీ వుండవు.
* మిక్కిలి చౌక.
* ఉపయోగించడం చాలా సులువు
* సేఫ్టీ రేజరును వాడు ప్రతివారికి తప్పనిసరిగా అవసరమైనది.
* అన్నిరకాల రేజరుబ్లేడ్లకు పదునుపెట్టును.

పెద్దషాపు లన్నింటిలోను అమ్మబడును

రీగల్ యేజన్సీస్, పో. బా. 3, వెల్లూరు (నార్తు ఆర్కాటు).

దిగువ డిస్ట్రిబ్యూటర్ల వద్ద స్టాకులు లభించును.

మెసర్స జి. జి. టైన్ స్టోర్సు, 5/6, బజారు రోడ్డు, మైలాపూరు, మద్రాసు.
,, శ్రీ దుర్గా ఏజన్సీస్, గాంధీపేట, గుంటూరు, (ఎం. ఎస్. ఎం.)
,, ఆంధ్రాజనరల్ స్టోర్సు, మచిలీపట్నం
వాడపల్లి గంగాధర శర్మగారు, మెయిన్ రోడ్డు, ఏలూరు, (పశ్చిమగోదావరి).
మెసర్స అబ్దుల్ కరీం అండ్ కో., విజయనగరం (బి. ఎన్. ఆర్.)
మెసర్స యునిన్ జనరల్ స్టోర్సు, మెయిన్ బజారు, కర్నూలు.
మెసర్సు జి. కృష్ణ & సన్సు, అనంతపురం.

బంగారు వెండి ధరలు

మదరాసు, జనవరి 10 —

సవరను 1-కి	(టోకు ధర)	49-8-0
సవరను 1-కి	(చిల్లర ధర)	49-10-0
పెట్లా బంగారు	తులం	71-4-0
గోల్డు మోహరు 1-కి		70-11-0
సీమవెండి తులము 100-కి (రెడి)		122-0-0
వెండి తులం 1-కి		1-4-0

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి రూ. 15



ఒరిజినల్ ప్రైమువాచీలు, 10 సంవత్సరాల గ్యారంటీ క్రోమియంకేసు రూ 15/- క్రైస్తవులకు రూ.16/- 15 సంవత్సరాల గ్యారంటీ గల రోల్డుగోల్డు స్టీలుకేసు, 6 జాయింట్లు గలది రు 18/- స్త్రీల మోడల్ రు 19-8/- లెఫ్టినెంట్ జనరల్ 24/- క్రైస్తవులకు రు 35 పోస్టేజి 0-12-0 కెంపుగడియారాలు ఒకసారి కొనువారికి పోస్టేజి ఉచితం ఒక భూగోళము బయాస్కోపు, ఒక పాంటెక్ కలం, ప్రతి ఆర్డరుతో ఉచితం ఇంగ్లీషులో వ్రాయుడు.

JUBILEE WATCH CO.
Post Box No 122 3. Calcutta. (A P.)

రావుబహదూర్ గొల్లపూడి రైస్‌మిల్ ట్రైనింగు సెంటరు, బెజవాడ

యాభై (50) తైపిస్టు క్లాకు ట్రైనింగునిమిత్తము కావలెను. కావలసిన వారు వెంటనే దరఖాస్తులు పంపగలోగలరు. ఎలిగిలి ఎరుగుము మినహాయింపు

మేనేజింగు డైరెక్టరు.

వేజీలు 1168 వస్తుగుణప్రకాశిక వెల 5-0-0

ఆయుర్వేదసర్వస్వం, విటూరి వామనశాస్త్రి రచితము సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుగువారిని గురించి వాటి ఉత్పత్తి స్థానములు, రసవీర్యవిపాకములు, గణగతులు, కొప్పుపోసుయోగములు, నవీనశాస్త్రమతము దనురింగిని గుణములు అభివర్ణింపబడినవి. గు 5-0-0 ఖరీదు గల పుస్తకము సంపుటి దగ్గర రైల్వేస్టేషను పేరు చెప్పుకొనిన ఛార్జీలు మేమే భరించి పుస్తకము సంపుటి పరస్పరతి పరర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

ది తాతా ఆయిల్‌మిల్స్ కంపెనీ, లిమిటెడ్.

4254

ప్యాసింగ్ షో

సిగరెట్లు మంచి టానిక్కు. అవి అలసిన నరాలను త్వరలో ఉపశమింపజేసి, హాయిని గల్గించి, ఆరోగ్యాన్ని వృద్ధిచేయును. ప్యాసింగ్‌షోవల్ల మీరు యెక్కువ ఆనందం అనుభవించగలరు.

10 సిగరెట్లు 2½ అణాలు.

నాణ్యమైన ఆకు, ఆధునికమైన యంత్రాలు, పదునుచేయుటకు నిపుణులైన పనివారు, ఆరోగ్యశాస్త్రాను గుణ్యముగా తయారింపు. యివన్నీ కలిసి ప్యాసింగ్ షో వాడువారికి ఆరోగ్యము, ఆనందము చేకూర్చును.

PSC/79

కథారచనలో-గానంలో - మాటల్లో - ఛాయాగ్రహణంలో- నూతనకళాప్రమాణాన్ని నెలకొల్పిన మహోజ్వల చిత్రం.

ఆదిలక్ష్మి గర్వ మణచడానికి చెంచుపడుచును చేపట్టి రసవత్తరమైన నాటకమాడిన అహోబిల నారసింహుని అమరగాథ—

అహోబిలేశ్వరుని దివ్యదర్శనంచేసి ఆంధ్రులందరూ ధన్యులుగండి!—

తారాగణం

నాగయ్య, నారాయణరావు, కమలాకోట్నీస్, ఋష్యేంద్రమణి, లంకసత్యం, గరుడ్.

తమిళనాడు టాకీసువారి

చెంచులక్ష్మి

దర్శకుడు: ఎస్. సౌందరరాజన్.

Produced by:
Tamilnadu Talkies,
MOUNT ROAD, MADRAS.

Distributors for Andhra
Chamria Talkie Distributors,
BEZWADA.

Edited. Printed & Published by S Sambhu Prasad at the Andhra-Patrika Press, No. 7 Thambu Chetty Street, G.T. Madras.